చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
నిజామాబాద్
శుక్రవారం
31.10.2025
సంపుటి : 16 సంచిక: 33
పేజీలు: 8 వెల: రూ.5
ఎడిటర్ : సిరిగాద ప్రసాద్



## ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్..

సొంతగడ్డపై జరుగుతున్న మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత అమ్మాయిలు సంచలన బ్యాటింగ్‌తో ఫైనల్ చేరారు. గ్రూప్ దశలో అభిమానులు ఆశించిన స్థాయిలో ఆడలేక తడబడ్డ భారత్.. కీలక సెమీస్ పోరులో మాత్రం అంచనాలకు మించి దుమ్మురేపింది. నవీ ముంబైలోని డాక్టర్ డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరిగిన రెండో సెమీస్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో మట్టికరిపించి 8 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత సగర్వంగా ఫైనల్ చేరింది. ఆసీస్ నిర్దేశించిన 339 పరుగుల రికార్డు ఛేదనను భారత్.. మరో ఆరు తొమ్మిది బంతులు మిగిలుండగానే 5 వికెట్లు మాత్రమే కోల్పోయి ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక ఛేదనను విజయవంతంగా పూర్తిచేసింది. ఛేదనలో జెమీమా రోడ్రిగ్స్ (134 బంతుల్లో 127 నాటౌట్, 14 ఫోర్లు) తన కెరీర్‌లోనే మరుపురాని శతకంతో చెలరేగి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది.

# తుపాను బాధితులను ఆదుకుంటాం..

## హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ధాన్యం సేకరణపై అధికారులు దృష్టి పెట్టండి
తుపాన్ ప్రభావిత ఇవాళ ఏరియల్ సర్వే నిర్వహిస్తా
ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరక్కుండా చర్యలు చేపట్టాలి
అధికారుల సెలవులను రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలి
రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలి
తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ఉన్నతాధికారులతో సీఎం, మంత్రుల సమీక్ష



**చట్టం, హైదరాబాద్:**

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మొంథా తుపాను వల్ల ఉత్పన్నమైన పరిస్థితులను గమనంలోకి తీసుకుని ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. మొంథా తుపాను ప్రభావిత జిల్లాల్లో తీసుకున్న చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, తక్షణం చేపట్టాల్సిన కార్యాచరణ, సహాయక చర్యలపై ముఖ్యమంత్రి మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

**అధికారుల సెలవులను రద్దు..**

వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి.. తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో తీసుకోవలసిన చర్యలపై ముఖ్యమంత్రి అధికారులకు సూచనలిచ్చారు. అధికారుల సెలవులను రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు.

ప్రతి కొనుగోలు కేంద్రం నుంచి ప్రతి 24 గంటల పరిస్థితిపై రోజువారిగా కలెక్టర్లకు నివేదికలు అందించాలని చెప్పారు. నివేదికలు అందించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని చెప్పారు. ధాన్యం సేకరణలో పౌర సరఫరాల విభాగం ఎప్పటికప్పుడు కలెక్టర్లకు పరిస్థితులను వివరిస్తూ అవసరమైన సూచనలు చేయాలన్నారు. వరి కోతల కాలంలో తుపాను కారణంగా అనుకోని ఉపద్రవం రైతుల్లో తీవ్ర ఆవేదన మిగుల్చుతుందని, ఇలాంటి సందర్భాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిస్థితులకు అనుగుణంగా ధాన్యాన్ని దగ్గరలోని ఫంక్షన్ హాళ్లకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాల్సిందేనని, పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టర్, ఎస్పీలు సంయుక్తంగా ఒక మానిటరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా ఇంచార్జీ మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు. సహాయక చర్యలను ఎలాంటి లోటు లేకుండా, ఎక్కడా ప్రాణ నష్టం జరక్కుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ట్రాఫిక్‌ను మళ్లించాలని, ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తినష్టం జరక్కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా చెరువులు, వాగులు, మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, లోలెవల్ కల్వర్టుల వద్ద పరిస్థితిపై స్థానికులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని చెప్పారు.

# ఎకరాకు రూ.10 వేలు

- తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలి
- తుపాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం
- నేటి నుంచి అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేస్తారు
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



**చట్టం, ఖమ్మం:**

తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున అందిస్తామన్నారు. 4.5 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. ఖమ్మంలో మున్నేరు వరద ఉద్ధృతిని మంత్రి తుమ్మల పరిశీలించారు. మున్నేరు 26 అడుగులకు చేరిందని, ఇక పెరిగే అవకాశం లేదన్నారు. ఎగువ నుంచి వరద క్రమంగా తగ్గుతోందని తెలిపారు. మున్నేరు కరకట్టలు పూర్తయితే ఖమ్మం నగరానికి ఢోకా ఉండదని చెప్పారు. రెండు రోజులుగా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు. పునరావాస కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని వెల్లడించారు.

**కేంద్రం సహకరించకపోయినా అండగా నిలుస్తాం..**

పశుసంపద, ఇళ్లు నష్టపోయినా ఆదుకుంటామని చెప్పారు. 80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ‘నేటి నుంచి వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేస్తారు. నష్టపోయిన ప్రతి రైతు పంట వివరాలు నమోదు చేస్తారు. మార్కెట్‌లో తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనాలని ఆదేశించాం. 11 లక్షల టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. అధిక వర్షాలతో నష్టపోయిన పత్తి రైతులను ఆదుకుంటాం. కేంద్రం సహకరించకపోయినా ప్రతి రైతుకు అండగా నిలుస్తాం. గత ఏడాది వరదల్లోనూ భారీగా పంట నష్టం జరిగినా కేంద్రం సాయం చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదిక సమర్పించినా స్పందించలేదు’’ అని మంత్రి తుమ్మల విమర్శించారు.



# జలదిగ్బంధంలో వరంగల్

- మొంథా తుఫాన్ ప్రభావంతో అల్లకల్లోలం
- వాగులు ఉప్పొంగడంతో నిలిచిపోయిన వాహనాల రాకపోకలు
- ఇళ్లలోకి వరద నీరు చేరుకోవడంతో స్థానికులకు ఇబ్బందులు
- ముంపు ప్రాంతాల ప్రజలను పడవల సహాయంతో తరలింపు

**చట్టం, వరంగల్:**

ఉమ్మడి వరంగల్ జిల్లా మొత్తం అతలాకుతలమయింది. హైదరాబాద్‌వరంగల్ హైవే మొత్తం జలదిగ్బంధంలో చిక్కుకుంది. ప్రధానంగా వరంగల్ నగరంతో పాటు హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లోని పలు కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. వరంగల్‌హనుమకొండను అనుసంధానం చేసే హంటర్ రోడ్డులో బొంది వాగు ఉప్పొంగడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. భద్రకాళి ఆలయానికి రాకపోకలు బంద్ అయ్యాయి. ఆలయం నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు రోడ్డు జలమయమైంది. వరంగల్ తూర్పు పరిధిలో ఆరు పునరావాస కేంద్రాలను నగరపాలక సంస్థ అధికారులు ఏర్పాటుచేశారు. ముంపు ప్రాంతాల ప్రజలను పడవల సహాయంతో పునరావాస కేంద్రాలకు విపత్తు నిర్వహణ సిబ్బంది తరలించారు. ములుగు రోడ్డు వద్ద నాలా ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. సంతోషిమాత కాలనీ, డీకే నగర్, ఎన్ఎన్ నగర్, మైసయ్య నగర్, సమ్మయ్య నగర్, సాయి గణేశ్ కాలనీలోని ఇళ్లల్లోకి వరదనీరు చేరుకోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

**రంగంలో రెస్క్యూ టీమ్స్..**

హన్మకొండలోని హంటర్ రోడ్ లో ఉన్న సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నీట మునిగింది. ప్రస్తుతం ఈ హాస్టల్లో 200 మంది విద్యార్థులు చిక్కుకున్నారు. వీరిని రెస్క్యూ బృందాలు రెస్క్యూ చేస్తున్నాయి.వరంగల్లోని అండర్ రైల్వే బ్రిడ్జి ప్రాంతం, రామన్నపేట, కాశిబుగ్గ, వరంగల్ ఎన్ ఎన్ నగర్, బిఆర్ నగర్, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డి ఆర్ యఫ్, డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి బోట్ల సహాయంతో వరద ముంపులో చిక్కుకున్న వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. బీరన్న కుంట ప్రభుత్వ పాఠశాల, వరంగల్ లోని ఆరేపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం, ఎనుమాముల మార్కెట్లోని శుభం గార్డెన్ , కొత్త వాడలోని లక్ష్మీ గార్డెన్ తదితర పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.









# రేవంత్‌కు కేసీఆర్ గతే

భారీ వర్షాలతో రైతాంగం కన్నీరుపెడుతుంది
ప్రభుత్వం మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది
ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు
రైతులు అపారంగా నష్టపోయారు
నిమ్మకు నీరెత్తినట్టు తెలంగాణ ప్రభుత్వం
సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఓదార్చాలి



**చట్టం, స్టేట్ బ్యూరో:**

మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ప్రజలు అల్లాడిపోతుంటే...రైతాంగం కన్నీరు పెడుతుంటే ఈ ప్రభుత్వానికి మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది అని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. శామీర్‌పేట్‌లోని తన నివాసంలో గురువారం మీడియాతో మాట్లాడారు.‘ మొంథా తుఫాన్ వల్ల 35 శాతం అధిక వర్షపాతంతో రైతులు అపారంగా నష్టపోయారు. పత్తిచేలు జాలు పట్టాయి. మక్క వరి పంటలు ఎదగలేదు. ముంథా తుఫానుతో ఆంధ్రతో పాటు తెలంగాన రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు. గత వర్షాలకే రోడ్లు కోతకు గురయ్యి ఇంకా బాగు కాలేదు. కోత కోసి పెట్టిన మక్క, వరి కొట్టుకుపోయాయి, మొలకలు వచ్చాయి, బూజు పట్టాయి. పత్తి చెట్టుమీదనే రాలిపోయింది. చేతికి రావాల్సిన పంట నీళ్ళపాలయ్యింది’అని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. ‘మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటిస్తున్నారు. ఏపీ ప్రభుత్వ యంత్రాంగం ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతుంది. రైతులతో మాట్లాడి ధైర్యం చెప్తున్నారు. కానీ తెలంగాణ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉంది’అని ఎంపీ ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు. ‘ఉమ్మడి కరీంనగర్, వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్షల ఎకరాలలో పంట అక్కరకు రాకుండా పోయింది. కార్లు కొట్టుకు పోయాయి మనుషులు కొట్టుకుపోయి భయానక వాతావరణం ఉంది. భీమదేవరపల్లి మండలంలో 41 cm వర్షం పడింది అంటే ఎంత విధ్వంసం సృష్టించిందో అర్థం చేసుకోవచ్చు. వరంగల్ సగం పట్నం 6 ఫీట్ల నీళ్లలో ఉంది. రైతులు ఏడుస్తున్నారు. గ్రామాల్లో విషాదం ఉంది’అని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు.

‘పంట, ఇళ్ల నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలి అని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఓదార్చాలి అని కోరారు.‘నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం అందించాలి. ఇంట్లో ఉన్న సామాను కూడా కొట్టుకు పోయింది. వారికి తక్షణమే సహాయం అందించాలి. అన్ని పార్టీలు జూబ్లీహిల్స్ ఎన్నికలు పక్కన పెట్టీ సహాయక చర్యల్లో పాల్గొనాలి’అని ఎంపీ ఈటల రాజేందర్ డిమాడ్ చేశారు.

‘గ్రామ పంచాయతీలో పనులు చేసిన వార్డు మెంబర్లకు సర్పంచులకు బిల్లులు రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దసరాకు చెల్లిస్తామని ఇప్పటివరకు చెల్లించలేదు.ఇంత భయంకరమైన, దరిద్రపు పరిస్థితిని ఎప్పుడూ ఎదుర్కోనలేదు’ అని ఎంపీ ఈటల రాజేందర్ అసహనం వ్యక్తం చేశారు.‘మంత్రుల మధ్య ఉన్న వైరుధ్యాలు, కొట్లాటలు, పంపకాలు, దందాలతో సరిపోతుంది తప్ప ప్రజలను పట్టించుకునే పాపాన పోవడం లేదు. ముఖ్యమంత్రిని ఒక్కటే డిమాండ్ చేస్తున్నాను.మీ అంతర్గత కుమ్ములాటలు పక్కనపెట్టి ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టి పరిష్కరించాలి’అని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పట్టిన గతే రాబోయే రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డికి అదేగతి పడుతుంది అని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు.‘ప్రజలు ఇప్పుడు మిమ్మల్ని ఏమీ అనకపోవచ్చు కానీ సందర్భం వచ్చినప్పుడు కర్ర కాల్చి వాత పెడతారు. కేసీఆర్‌కి అదే చేశారు.కేసీఆర్‌కు కూడా ఇలానే అందర్నీ వారి శక్తి ఎంత...కథ ఎంత అని సప్రస్ చేసే ప్రయత్నం చేశారు. వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన కూడా కేసీఆర్ పార్టీని ప్రజలు ఎలా బొంద పెట్టారో చూసాం. రేవంత్ రెడ్డి ఈ అధికారం మీకు శాశ్వతం కాదు. మీకు అధికారం ఇచ్చింది ప్రజల మీద దాడులు చేయించడానికి, దోచుకోవడానికి కాదు. వెంటనే భూమి మీదకు వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించాలి’అని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

CHATTAM NEWS

## స్కూల్, ప్రైవేట్ బస్సులపై తనిఖీలు : సి ఐ వెంకట నారాయణ



**చట్టం, బోధన్ :** బోధన్ పట్టణ పరిధిలో రోడ్డు భద్రతను బలోపేతం చేసే దిశగా సిపి ఆదేశాల మేరకు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో బోధన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. స్కూల్ బస్ లు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు పై ప్రత్యేక దృష్టి సారించి, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, తదితర భద్రతా పత్రాలు పరిశీలించారు. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన బోర్డులు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ల వినియోగం వంటి అంశాలు కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా SHO బోధన్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో ఎట్టి రాజీ లేదు అని,భద్రతా చర్యలు పాటించని వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. జిల్లాలో ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు కూడా అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు కోరారు.

## గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది రూరల్ ఎమ్మెల్యే.. భూపతి రెడ్డి



**చట్టం ధర్పల్లి;** గిరిజనాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్. భూపతిరెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం ధర్పల్లి మండల కేంద్రంలో లంబాడీల ఆరాధ్య దైవమైన రామారావు మహారాజ్ ఐదవ వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన గిరిజనులతో కలిసి పాల్గొన్నారు. రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామారావు బోధనల ద్వారా గిరిజనులు ఎంతో అభివృద్ధి చెందారని గుర్తు చేశారు. ధర్పల్లి ఇందల్వాయి డిచ్పల్లి మూడు మండలాలకు డిచ్పల్లి లో ఒక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, ధర్పల్లిలో లంబాడీల కల్యాణ మండపం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండలాల నుంచి వచ్చిన గిరిజన నాయకులు గిరిజనులు భారీ ఎత్తున పాల్గొన్నారు .మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్న బాలరాజ్ చెలిమెల నరసయ్య చిన్నారెడ్డి,సిహెచ్ శ్రీనివాస్ పుప్పాల సుభాష్ సురేందర్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తడిసిన వరి రైతులను పరామర్శించిన బీజేపీ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ రూరల్ మండలంలో భారీ వర్షాల కారణంగా కల్లాలలో తడిసిన వరి ధాన్యం పరిస్థితిని బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ స్వయంగా పరిశీలించారు. నిన్నటి వర్షాలతో పలు గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోవడంతో, కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ, పది రోజుల క్రితమే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు ఒక్క క్వింటాల్ వడ్లను కూడా కొనలేదని విమర్శించారు. వర్షాలతో నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. తక్షణమే ఈ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ప్రతి గింజను, మ్యాచర్ లేదా నాణ్యత సమస్యల పేరుతో తిరస్కరించకుండా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షుడు లింగంపల్లి కుంటయ్య, పల్లికొండ నారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ చింతకుంట గౌతమ్, బూత్ అధ్యక్షులు ఆడెపు విజయ్, ఆది జలంధర్, నల్ల వెంకట్ రెడ్డి, కల్లెడ్ల నరేష్, బుర్ర వినోద్ తదితర బీజేపీ నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రామారావు మహారాజ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న భాజపా నాయకులు



**చట్టం ధర్పల్లి;** గిరిజనుల ఆరాధ్య దైవమైన రామారావు మహారాజ్ ఐదవ వర్ధంతిని పురస్కరించుకొని ,ధర్పల్లి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన రామారావు మహారాజు వర్ధంతి కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు జిర్ర మహిపాల్ మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**చట్టం, సారంగాపూర్ :** సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో మండలానికి చెందిన 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముభారక్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి నాయకులు ముత్యం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపె విలాస్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు నరేష్, మండల సీనియర్ నాయకులు చంద్ర ప్రకాష్ గౌడ్, రాజేందర్ రెడ్డి, రాంశంకర్ రెడ్డి, సాహెబ్ రావ్, గంగారెడ్డి, ముత్యం రెడ్డి, కేవ్లా నాయక్, ప్రకాష్, దావోజి నాయక్, నారాయణ, జమాల్ , మండల ఉపాధ్యక్షులు తిరుమల చారి, విజయ్, మధు, మండల నాయకులు రాజరెడ్డి, సత్యపాల్ రెడ్డి, నర్సయ్య, లింగారెడ్డి, సాగర్ రెడ్డి, గంగాధర్, పోతన్న, చెన్న రాజేశ్వర్, లక్ష్మణ్, శేఖర్, గద్దర్, సబ్లె నానక్ సింగ్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కేదార్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ గారు, జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్ గారు ప్రారంబించారు. పత్తి కనీస మద్దతు ధర క్వింటాల్ కు రూ.8110/ ఉందని తెలిపారు. రైతులు బయట మార్కెట్లో దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ CCI కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంట కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి నాయకులు మేడిసెమ్మ రాజు, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయి, తాజా మాజీ కౌన్సిలర్లు, పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సోయా కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చట్టం పోతంగల్ : నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలంలోని సహకార సంఘం పరిధిలోకి పోతంగల్ లో సోయా కొనుగోలు కేంద్రాన్ని స్తానిక నాయకులతో కలిసి అదికారులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సోయా కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ అన్నారు. ప్రభుత్వ మద్దతు ధర 5328రూ. క్వింటాల్ కు అందజేస్తుందనీ రైతులు తాము పండించిన సోయాలను ప్రభుత్వ కోనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, తాసిల్దార్ గంగాధర్, సహకార సంఘం ప్రత్యేక అధికారి ఎండి రియాజుద్దీన్, స్థానిక నాయకులు పుప్పాల శంకర్, నిరడి గంగాధర్, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

# దాడిని నిరసిస్తూ లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ మహా పదర్శన ర్యాలీ

- **మన్యశ్రీ మందకృష్ణ మాదిగ విలేకరుల మీడియా సమావేశంలో వెల్లడి**
- **చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ గారి దాడి ఘటన మీద కేసు ఎందుకు నమోదు చేయడం లేదు**
- **ఎన్నో కేసులను సుమోటోగా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ గారి మీద జరిగిన దాడి కనిపించడం లేదా..!**



**చట్టం న్యూస్ సంగారెడ్డి:** సిజే గారిపై జరిగిన దాడికి నిరసనగా తేదీ నవంబర్ 1 న హైదరాబాద్ లో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీని నిర్వహిస్తున్నామని గురువారం నాడు సంగారెడ్డి లో రెడ్లాస్ ఇన్ హోటల్ లో మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ, ఈ ర్యాలీకి ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు అలాగే న్యాయ వ్యవస్థ మీద గౌరవాన్ని నిలబెట్టడం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం,కోసం కులాలు, మతాలు, పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మభూషణ్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కోరారు. అదేవిధంగా దేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు. ఎన్నో కేసులను సుమోటోగా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ గారి మీద జరిగిన దాడి కనిపించడం లేదా..? అనేక విషయాల మీద స్పందించే మానవ హక్కుల కమిషన్ కు మౌనం ఎందుకు..? కోర్టులో దాడి జరిగినా కంటెంట్ ఆఫ్ కోర్టు, కోర్టు ధిక్కరణ కింద శిక్షలు ఎందుకు పడవని అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టీస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి నేటికి 20 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ గారి స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? తను దళితుడు కాబట్టే స్పందించాల్సిన రాజ్యాంగ వ్యవస్థలు కూడా మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు. హర్యానాలో ఒక లాయర్కు జడ్జికి వాగ్వివాదం జరిగితే జడ్జిని అమర్యాదగా మాట్లాడినందుకే అతనిపై సుమోటో కేసు పెట్టి చర్యలు తీసుకుంటున్నప్పుడు, ఇక్కడ సీజే గారి మీద బూటుతో దాడుచేసిన కూడా కేసులు, అరెస్టులు లేవని గుర్తుచేశారు. దేశ ప్రధాని కాంచి మొదలుకుంటే, ప్రతిపక్ష కాంగ్రెస్ అగ్ర నేతలు, దేశవ్యాప్తంగా దాడి ఘటనను ఖండించారని, ఈ ఘటన అనాగరికమైనది ఐనా అరెస్టులు, చట్టపరమైన కేసులు లేవని, దీనికి కారణం సిజే దళితుడు కావడమేనని మండిపడ్డారు. దాడిని ఖండించిన వాళ్లు కండన వరకే పరిమితమై అరెస్టుకు, కేసులు పెట్టాలని డిమాండ్ చేయకపోవడం ఆంతర్యం ఏమిటని..? ఈ ద్వంద్వ విధానాలతో దళితుల అస్తిత్వము ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు ఆత్మగౌరవం కంటే ఏది ముఖ్యం కాదని అన్నారు. విశ్వాసాలు, ధర్మాల పేరుతో దాడులకు దిగితే చట్టాలు వర్తించవా అని ప్రశ్నించారు. అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద జరిగిన దాడి దళితులపైన, న్యాయ వ్యవస్థ మీద, రాజ్యాంగ స్ఫూర్తి మీద జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు. దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు. అందుకే గవాయి గారిపై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ గారిపైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు.కానీ మూడు వారాలుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి. నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని అన్నారు. చీఫ్ జస్టిస్ గవాయి గారిపై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని , ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు అలాగే న్యాయ వ్యవస్థ మీద గౌరవాన్ని నిలబెట్టడం కోసం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం కోసం కులాలు, మతాలు, పార్టీలతో సంబంధం లేకుండా పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ నవంబర్ 1న సమయం ఉదయం 11 గంటలకు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి సెక్రటేరియట్ పక్కన ఉన్న గల అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన మహా ర్యాలీ జరుగుతుందని, ఈ ర్యాలీకి రాష్ట్ర నలుమూలల అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలిరావాలని కోరారు.ఈ సమావేశంలో రామారాపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇంచార్జ్ వీఎస్ రాజు మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు జిల్లా ఇన్చార్జ్ పెద్ద గీత మాదిగ, ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు,అబ్రహం మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు, దేవరంపల్లి అశోక్ మాదిగ ఎం జె ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్,విహెచ్పియస్ జిల్లా కన్వీనర్, నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి వెలమల ప్రమోద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రామ్ చందర్ మాదిగ ఎం.ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు,ముక్కగళ్ళ కవిత మాదిగ ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు, పొట్టోల్ల వెంకటేష్ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు సడకుల కృష్ణ మాదిగ ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు బూడిద నవాజ్ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు,జయరాజ్ మాదిగ ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు,బాపనపల్లి రవి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు,కేసారం నటరాజ్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి, బండ రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి,మచ్చుకురి సాయిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి, కొంగేరి కృష్ణ మాదిగ, జాన్ మాదిగ విజయ్ ప్రసాద్ మాదిగ, ఎర్రోళ్ల రమేష్ మాదిగ, ఏర్పుల పెంటయ్య మాదిగ, కందుకూరు యేసయ్య, బందెల రవి కుమార్ మాదిగ, దర్బార్ రమేష్ మాదిగ, భాస్కర్ మాదిగ, ఇరిగిపల్లి శివ మాదిగ, మల్లెపల్లి శ్రీకాంత్ మాదిగ, ఉల్లాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో భారీ వర్షా నికి అతల కుతలం



- **కొన్ని మండలాల్లో రాకపోకలకు అంతరయం**
- **తడిసి ముద్దయిన పత్తి సోయా వరి ధాన్యం**

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లాలో మెంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలోని ఆయా మండలా గ్రామాలలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి వాగులు వంకలు పొరలు పొంగి అతని అయింది, ఆరంగాళ్ళు కష్టపడి పండించిన పంట రైతు నోట్లో మట్టి అనే చందగా మారింది ఖరీఫ్ సీజన్ ముగియక ముందే సోయా పత్తి మినుము మొక్కజొన్న లాంటి పంటలు కొందరు తమ తమ చేన్లో ఆరబెట్టగా మరికొందరు ప్రధాన రహదారులపై పెట్టడంతో చేతికి వచ్చిన పంట ఇంట్లో రావడానికి కష్టంగా మారింది, బుధవారం రాత్రి కురిసిన తుఫాన్ ప్రభావంతో భారీ వర్షానికి పత్తి పంట పూర్తిగా తడిసి ముద్దయింది, పత్తివేరడానికి ముందే కూలీలు దొరకపోవడంతో వ్యవసాయ రైతులు యజమానులు ధిక్కరబిక్కర అవుతూ తెల్ల బంగారం నల్ల బంగారంగా మారి గిట్టుబాటు ధర వస్తుందో లేదో అని సమాలోచనలుసమాలోచనలో పడ్డారు. ఈ నేపథ్యంలో బాసర మండల పరిధిలోని కిరగుల్,టాక్లి, లబ్ది దూడపూర్ బిద్రెల్లి గ్రామ సమీపాన ఉన్న వాగులు వంకలు పొంగి మురళి ఉండడంతో బయట వెళ్లడానికి అంతరాయంగా మారింది. బాసర నుండి ఓని బాబు వద్ద వంతెన పూర్తిగా వరద నీటితో మునగడంతో ఇటీవలనే గత నెల క్రితం పూర్తిగా 40 రోజులపాటు భారీ వర్షాలకు వంతెన మునిగి గ్రామం వరకు నీరు రావడంతో రాకపోకలు స్తంభించడంతో ఇటీవలనే గత 20 రోజులు గడవక ముందే మళ్లీ వాగులోకి నీరు రావడంతో బాసర వెళ్లాలంటే ప్రధాన అర్హతతో పాటు వంతెనపై నీరు ఉండడంతో రాకపోకలు స్తంభించాయి, ఈ ప్రాంతం నుండి దాదాపు 20 గ్రాముల ప్రజలు బాసర రైల్వే ద్వారా విద్య వైద్య వ్యాపార నిమిత్తం నిత్యం పదుల సంఖ్యలో ద్విచక్ర తమ తమ ప్రత్యేక వాహనాలలో నిజామాబాద్ బోధన్ హైదరాబాద్ మహారాష్ట్ర నాందేడ్ ముంబై ప్రాంతాలకు తరలి వెళ్తారు, దాదాపు ఆరు గ్రామాల బాసర మండల ప్రజలు ప్రతి బుధవారం సంత కోసం వెళ్లాలంటే కష్టంగా మారింది. ఈపాటికి రవి సీజన్ మొదలైన తరుణంలో చీటికిపాటికి వర్షాలు పడడంతో పాటు ఏకంగా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షానికి చేన్లు తడిసి ముద్ద అవడంతో, ఇప్పటికే కాలం గడిచిపోతున్న పంట పొలంలో మాత్రం విత్తనాలు పడకపోవడంతో రైతులు జంకుతున్నారు. ఇటీవలనే ఖరీఫ్ సీజన్లో భారీ వర్షాలకు సోయా మినుము పెసర మొక్కజొన్న పంటలు నీట మునగడంతో రైతులు లబోదిబో మంటున్న తరుణంలో కనీసం రవి సీజన్లో పంట ఇంటికి వస్తున్న నేపథ్యంలో ఇలాంటి వర్షాలకు కాలం గడుస్తున్న విత్తనాలు ఎప్పుడు నాటాలని సందిగ్ధంలో రైతులు ఉన్నారు. ఇప్పటికైనా ఇలాంటి భారీ వర్షాలు ఇలానే ఉంటే రైతు పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని రైతులు తమ తమ ఆవేదన వెల్లబుచ్చుకుంటున్నారు. రైతు గోస అనేకం ముఖ్యంగా మన దేశంలో రైతు పండించిన పంట ప్రతి వ్యాపారి అధికారి వారు పండించిన ప్రతి గింజను తింటున్నమంటే వారి కష్టమే అని రైతులకు నిసర్గ కాలం సరిగ్గా లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

## మానవత్వం చాటుకున్న బోధన్ ఆర్టీసీ బస్ కండక్టర్



**చట్టం /నిజామాబాద్ ప్రతినిధి :** మనుషుల్లో ఇంకా మానవత్వం బ్రతికే ఉందని చాటి చెప్పిన బోధన్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్ కండక్టర్లు . వివరాల్లోకెళ్తే నిజామాబాద్ జిల్లా బోధన్ డిపోకు చెందిన బస్సు నంబర్ AP29Z1863 కు చెందిన కండక్టర్ సాయిలు, TS16UC3444 బస్సు కండక్టర్ రాజమణి, తమ మానవత్వాన్ని చాటుకున్నారు. అయితే TS 16 UC 3444 బస్సులో ఒక మహిళ ప్యాసింజర్ తన లగేజ్ ని బస్సులో ఒక సీట్లో ఉంచి మంచినీళ్లు కొనుక్కోవడానికి కిందికి దిగింది. ఆమె తిరిగి వచ్చేసరికి ఆ బస్సు అక్కడి అక్కడినుంచి బయలుదేరి వెళ్లిపోయింది. దాన్ని గమనించిన సదరు మహిళ నిజామాబాద్ బస్టాండ్ లో ఉన్న కంట్రోలర్ కి ఫిర్యాదు చేయగా ఆ కంట్రోలర్ మహిళ వద్ద వివరాలు తెలుసుకొని ఆ బస్సు గురించి తెలుసుకోగా అక్కడే ఉన్న ఇంకొక బస్సుకండక్టర్ సాయిలు ను అంతకుముందు వెళ్లిన గురించిన వివరాలు కంట్రోలర్ అడిగి తెలుసుకోగా కండక్టర్ సాయిలు అక్కడి నుంచి బయలుదేరిన బస్సులో కండక్టర్ రాజమణి ఉందని ఆ రాజమణికి చరవాణి ద్వారా విషయాన్ని తెలియజేశాడు. అయితే ఆ మహిళకు చెందిన బ్యాగులో బట్టలు, పదిహేను వేల రూపాయల నగదు, సదరు మహిళలకు చెందిన చరవాణి ఉన్నాయని సదరు మహిళా సాయిలు అనే కండక్టర్ కు తెలపడం జరిగింది. ఈ విషయాన్ని పూర్తిగా కండక్టర్ సాయిలు మరో బస్సు కండక్టర్ అయిన రాజమణికి తెలిపి అక్కడ జానకంపేటలో ఒక కిరాణా షాప్ లో ఇవ్వవలసిందిగా సూచించాడు. కండక్టర్ సాయిలు చెప్పిన విధంగానే కండక్టర్ రాజమణి సదరు మహిళ లగేజ్ ని ఒక కిరణ్ షాప్ లో ఇవ్వడం జరిగింది. సాయిలు కూడా బోధన్ డిపోకు చెందిన కండక్టర్ కావున ఆ బస్సు బోధనకే వెళ్లవలసి ఉండగా ఆ బస్సులో ఆ మహిళలను తీసుకొని జానకంపేటలో కిరణా షాప్ నుండి సదరు మహిళలకు చెందిన లగేజ్ ని తీసుకొని అ మహిళకు భద్రంగా ఆ బ్యాగ్ ని అప్ప చెప్పడం ఆ బ్యాగ్ నిజరిగింది. సదరు మహిళా బ్యాగ్ లో అన్న వస్తువులను నగదును పరిశీలించి చూడగా అవన్నీ కూడా భద్రంగా ఉన్నాయని. తమకు సహాయం చేసిన కండక్టర్ సాయిలు, మహిళా కండక్టర్ రాజమణి,చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అక్కడే ఉన్న జాన్కంపేట గ్రామస్తులందరూ ఈ విషయాన్ని తెలుసుకొని కండక్టర్ సాయిలు నీ గౌరవప్రదంగా పలకరించారు అలాగే మహిళా కండక్టర్ రాజమణి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్తులు కండక్టర్ ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి వ్యక్తులు రవణ వ్యవస్థలో ఉండడం వల్ల ఎవరైనా వారి వస్తువులు మర్చిపోతే వారికి అప్పచెప్పి మానవత్వాన్ని చాటుకోవడంలో బోధన్ డిపోకు చెందిన కండక్టర్లకు హృదయపూర్వక వందనాలు తెలియజేశారు.

## భారీ వర్షా లకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **బాసర తాసిల్దార్ పవన్ చంద్ర జాకటి**



**చట్టం, బాసర :** బాసర మండల పరిధిలోని పలు గ్రామ ప్రజల తో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు రేపు రెండు రోజుల పాటు వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాసర తాసిల్దార్ ఒక ప్రకటనలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... లోతట్టు, ముంపు ప్రాంతాలలో ఉన్న ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే చెరువులు, విద్యుత్తు ఇనుప స్తంభాలు జాలీల వద్దకు విద్యుత్తు మీటర్ల దగ్గరకు వెళ్ళవద్దని, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లలో ఉండవద్దని, గోదావరి నది పరివాహక ప్రాంతంలో జాలర్లు కానీ, పశువుల కాపర్లు కానీ వెళ్ళకూడదని ఎగువ నుండి భారీగా నీరు ప్రవహిస్తున్నందున. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎగువ గోదావరి మహారాష్ట్ర నుండి భారీ నీటి ప్రవాహం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి బాసర తాసిల్దార్ పవన్ చంద్ర జాకటి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రసిద్ధిగాంచిన శివాలయం మందిరం ప్రహరి గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన గ్రామ పెద్దలు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం సాటాపుర్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శివాలయ మందిరానికి ప్రహరి గోడ నిర్మాణానికి సాటాపూర్ గ్రామ వాస్తవ్యులు పెద్దలు అబ్బ గోని లక్ష్మీ నరసయ్య గౌడ్ శివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తలపిస్తూ తన వంతు సహకారం 51,111 / రూపాయల విరాళాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేసి ఔన్నత్యం చాటుకున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ సాటపూర్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శివాలయం మందిరానికి మండల పరిధిలోని పెద్దలు, నాయకులు, వ్యాపారవేత్తలు ప్రహరీ గోడ నిర్మాణానికి భాగస్వాములై తమ వంతు సహకారాలు అందించి భగవంతుని ఆశీస్సులు కృప కటాక్షాలు, పొందాలని ఆకాంక్షించారు. ప్రహరీ గోడ నిర్మాణానికి మానవ దృక్పథంతో విరాళం అందించిన అబ్బ గోని లక్ష్మీ నరసయ్య గౌడ్ ను దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మేక సంతోష్, తాజా మాజీ సర్పంచ్ వికార్ పాషా, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, రఘు, డాక్టర్ దశరథ్ , అర్జున్, మేక నాగనాథ్, పూజారి మన్మధ స్వామి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి

- **ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్ డిమాండ్**
- **తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత**



**చట్టం నవీపేట్:** తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వంవెంటనే కొనుగోలు చేయాలని ఏఐకేఎస్ జిల్లా ఉపాఅధ్యక్షులు దేవేందర్ సింగ్ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ వెంకటరమణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ సింగ్ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పంటలు కోసిన వడ్లు తడిసిపోయి రైతుల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టార్పిన్ కవర్లను కూడా పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. తూకం పేరుతో రైస్ మిల్లర్లు దోపిడీని అరికట్టాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రజాసంఘాల మద్దతుతో ఇవ్వడం జరిగింద అని అన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్, సిఐటియు మండల అధ్యక్షులు మేకల ఆంజనేయులు, కెవిపిఎస్ మండల కన్వీనర్ గౌతమ్, సిపిఎం పార్టీ మండల నాయకులు షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**చట్టం నవీపేట్ :** నవీపేట్ మండలంలోని అభంగపట్నం, తడగం గ్రామాలలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం మిలులకు తరలించే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రైతుల ప్రయోజనాలతో ముడిపడిన అంశాల్లో విధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అలాగే వారి ఖాతాలో బిల్లులు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తుఫాను ప్రభావంతో బుధవారం కురిసిన అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వెంకటరమణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి అగ్రగామిగా ఎమ్మెల్యే మదన్ మోహన్ఎల్లారెడ్డిలో అభివృద్ధికి కొత్త దిశ..!

- **ఎల్లారెడ్డిలో 1,000 గజాల స్థలంలో మత్స్య మార్కెట్ మంజూరు**



**చట్టం/ ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి నియోజకవర్గం నేడు అభివృద్ధి పథంలో వేగంగా పయనిస్తోంది. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, వృత్తి వర్గాలకు కొత్త ఆశ చూపించడం అనే లక్ష్యంతో కృషి చేస్తున్న ప్రజా నాయకుడు, ఎమ్మెల్యే కే. మదన్ మోహన్ రావు మరొక ముఖ్యమైన విజయాన్ని సాధించారు. మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన చేసిన కృషి ఫలితంగా, ప్రభుత్వం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో 1,000 గజాల స్థలాన్ని మత్స్య మార్కెట్ నిర్మాణానికి మంజూరు చేసింది. అంతేకాకుండా, సదాశివనగర్, లింగంపేట్, గంధారి మండలాల్లో కూడా చేపల మార్కెట్లు, చేపల నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయన్నారు.

**మత్స్యకారుల కష్టాలు గమనించిన ప్రజానాయకుడు:**
ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని మత్స్యకారులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య చేపల విక్రయానికి, నిల్వకు సరైన వసతుల లేమి. ప్రతి రోజు చేపల వ్యాపారం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం, ఆర్థికంగా నష్టపోవడం మత్స్యకార కుటుంబాల జీవనాన్ని కష్టాల్లోకి నెట్టింది. ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, మత్స్యకారుల సంఘ ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలను విన్నారు. ఆ వెంటనే ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి మండల కేంద్రంలో మత్స్య మార్కెట్ లు, ఫిష్ స్టాక్ యార్డులు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన పంపామన్నారు.

**ఎమ్మెల్యే కృషికి ప్రభుత్వ గుర్తింపు:**
మదన్ మోహన్ రావు ప్రతిపాదనను పరిశీలించిన ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మత్స్య శాఖ అధికారులను సమన్వయం చేసి పరిశీలన చేపట్టింది. దాంతో... ఎల్లారెడ్డి మండలం: 1,000 గజాల స్థలం మంజూరు అయి, మార్కెట్ ఇప్పటికే ప్రారంభమైంది... సదాశివనగర్ మండలం: స్థలం మంజూరు కాగా, నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. లింగంపేట్ మండలం: స్థల గుర్తింపు పూర్తయింది, ప్రభుత్వం ఆమోదం కోసం ప్రతిపాదన పంపబడింది.
గాంధారి మండలం: ప్రతిపాదన పరిశీలనలో ఉంది, త్వరలో మంజూరు అవనుంది. జిల్లా మత్స్యాధికారి నివేదిక ప్రకారం, ఈ మార్కెట్లు పూర్తిస్థాయిలో అమలు అయితే నియోజకవర్గంలోని మత్స్యకార కుటుంబాల జీవనోపాధి గణనీయంగా మెరుగుపడనుందన్నారు.

**మత్స్య మార్కెట్లు అంటే గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పునాది:**
ఈ మార్కెట్ల ద్వారా చేపల విక్రయం మాత్రమే కాదు... శీతల నిల్వలు, రవాణా, శుభ్రత, ప్యాకేజింగ్ వంటి సదుపాయాలు కూడా ఏర్పడుతాయి. దీని వలన గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. మత్స్యకారులు తమ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసి, సరైన ధరకు అమ్ముకునే అవకాశం లభిస్తుంది. ఈ విధంగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొత్త ఊపు వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారన్నారు.

**మత్స్యకార సంఘాల ఆనందం:**
ఈ నిర్ణయంతో మత్స్యకార సంఘాలలో ఆనందం నెలకొంది. మేము చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల ఇప్పుడు నిజమైంది. మా సమస్యలను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావు గారికి మేము కృతజ్ఞులం అని ఎల్లారెడ్డి మత్స్యకార సంఘ నాయకులు తెలిపారు. ఇక సదాశివనగర్, లింగంపేట్ మండలాల మత్స్యకారులు కూడా ఇదే తరహా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, మదన్ మోహన్ రావు కృషి వల్ల మాకు జీవన భద్రత లభించింది. ఆయన వంటి నాయకులు ఉంటేనే గ్రామీణ వృత్తి వర్గాల భవిష్యత్తు ప్రకాశవంతం అవుతుంది అన్నారు.

**ప్రజల కోసం అంకితభావంతో పని చేసే నాయకుడు:**
ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉంటారు. గ్రామాలను సందర్శిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వాటిని సంబంధిత శాఖలకు తెలియజేయడం, పరిష్కారం వచ్చే వరకు పర్యవేక్షించడం ఆయన ప్రత్యేకత. మత్స్యకారులే కాదు, రైతులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, వృత్తి వర్గాలు, ప్రతి ఒక్కరికి ఆయన అండగా నిలుస్తున్నారన్నారు.

**ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ:**
మత్స్యకారులు మన గ్రామీణ జీవనంలో అవిభాజ్య భాగం. వారికి స్థిరమైన వృత్తి, సరైన మార్కెట్, భద్రతా వాతావరణం అందించడమే నా లక్ష్యం, ప్రజల అభివృద్ధే నా బలమని ఎల్లప్పుడూ నమ్ముతాను అని అన్నారు.

**ఎల్లారెడ్డి అభివృద్ధికి కొత్త రూపం:**
ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాలనలో ఎల్లారెడ్డి నియోజకవర్గం మారుతోంది. రోడ్లు, విద్యుత్, నీటి వసతులు మాత్రమే కాదు గ్రామీణ వృత్తి వర్గాల అభివృద్ధికి కూడా ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారు. మత్స్య మార్కెట్లు, రైతు కేంద్రాలు, ఆరోగ్య సదుపాయాలు, విద్యా అభివృద్ధి ప్రతి రంగంలో సమతౌల్య అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రజల మాట వింటూ, ప్రభుత్వ సహకారంతో పనిచేస్తున్న మదన్ మోహన్ రావు, ఎల్లారెడ్డి ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచారు.

**ప్రజల అభిప్రాయ సేకరణ:**
ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రజల మధ్యకు వచ్చి సమస్యలు తెలుసుకుంటారు. ఆయన పాలనలో ఎల్లారెడ్డి నియోజకవర్గం నిజంగా అభివృద్ధి సాక్షిగా మారుతోంది, అని స్థానికులు అభిప్రాయపడ్డారు. మత్స్య మార్కెట్లతో పాటు, గ్రామీణ వృత్తుల అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయం, అని మత్స్యకారురాలతో పాటు ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలిపారు.

**ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాలనలోనే 'మత్స్యకారుల సుభిక్షం':**
మత్స్యకారుల కోసం చేపట్టిన ఈ ప్రాజెక్టులు విజయవంతమైతే, ఎల్లారెడ్డి నియోజకవర్గం రాష్ట్రంలోనే మోడల్‌గా నిలుస్తుందనే నమ్మకం ఉంది. ప్రజల ఆశలు నెరవేర్చే నాయకుడిగా మదన్ మోహన్ రావు నిలిచారు. ప్రజల కోసం, గ్రామాల కోసం, అభివృద్ధి కోసం ఇదే ఆయన నినాదం... ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో ఎల్లారెడ్డి నిజంగా అభివృద్ధి సాక్షిగా మారుతోందన్నారు.

# జహీరాబాద్ పట్టణంలో విద్యాసంస్థలు బంద్ విజయవంతం

- **ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్**




**చట్టం న్యూస్ జహీరాబాద్:** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం జహీరాబాద్ పట్టణంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ ఏరియా అధ్యక్షుడు హరీశ్, మరియు డివైఎఫ్ఐ, కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని జహీరాబాద్ పట్టణంలో ఉన్న డిగ్రీ ప్రభుత్వ పాలిటెక్నిక్ ,ఇంటర్మీడియట్ కాలేజీలను బందు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని అన్నారు కళాశాలలో కోర్సు అయిపోయిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండ యజమాన్యం విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ పట్టణ నాయకులు అభి ,చిన్న ,కోటిరెడ్డి ,సాయిగౌడ్, ప్రసాద్, భరత్, నికిల్ ,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# తడిసి ముద్దైన వరి ధాన్యాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం వీరన్న గుట్ట గ్రామంలో గురువారం తడిసి ముద్దైన వరి కుప్పలగ ఉన్న ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి రైతులతో మాట్లాడుతూ ఏ ఒక్క రైతు కూడ అధైర్య పడకుండా ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేపడుతుందని గుర్తు చేశారు. వాతావరణం అనుకూలించిన పిదప ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, ఇందిరా క్రాంతి పథం కొనుగోలు కేంద్రాలు తేమశాతాన్ని పరిగణలోనికి తీసుకొని ఎప్పటికప్పుడు కొనుగోలు చేపట్టే లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని తాహసిల్దార్ శ్రావణ్ కుమార్ ను సూచించారు. అకాల వర్షానికి తడిసి ముద్దైన వరి ధాన్యాన్ని దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాల సమీపంలో గోనె సంచులు, హమాలీలు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోలు చేపట్టిన వరి ధాన్యానికి సంబంధించిన పట్టబుక్కు జిరాక్స్, ఆధార్ కార్డుల పత్రాలను ఎప్పటికప్పుడు అధికారులకు చేరవేసి సకాలంలో డబ్బులు అందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో కమలాకర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు తదితరులు ఉన్నారు.

# జిల్లా అధికార యంత్రాంగంతో సుధీర్ఘ చర్చల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**చట్టం జుక్కల్;** గురువారం రోజు కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి మరియు అన్ని శాఖల అధికారులతో సుధీర్ఘ చర్చల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.. జుక్కల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ పనులు ,సమస్యలు మరియు పేదలకు అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి చర్చించారు.. పనులు వేగవంతం చేయాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు.. ముఖ్యంగా ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నది తన ఆశయం అని, దానికి అధికారులు అందరూ సహకరించి నిబద్ధతో పనిచేయాలని కోరారు.. నియోజకవర్గంలో విద్యా, వైద్య వ్యవస్థలను మెరుగుపర్చాలని ,దానికి అనుగుణంగా భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు..పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడంలో రాజీపడబోమని తెలిపారు..

# వైభవంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి పదవీ విరమణ కార్యక్రమం



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఇందిరా నగర్‌లో ప్రధానోపాధ్యాయురాలు వంగల పద్మావతి పదవీ విరమణ సందర్భంగా గురువారం రోజున ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యా అధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించినప్పుడు ఉన్న ఉత్సాహం ఎంత ఉంటుందో, పదవీ విరమణ సమయంలో అంతే భావోద్వేగంతో విద్యార్థులను, సహచరులను విడిచి వెళ్తామన్నారు. పద్మావతి తన సేవా కాలంలో అనేకమంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజా ప్రభాకర్ రెడ్డి, అర్బన్ ఎంఈఓ యాదరెడ్డి, చిన్నకోడూరు ఎంఈఓ ఇంద్రానగర్ పాఠశాల ఇంచార్జ్ ఫసియుద్దీన్, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యురాలు భారతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంధువులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పద్మావతిని సన్మానిస్తూ, ఆమె సేవలను స్మరించుకున్నారు. పాఠశాల అభివృద్ధిలో ఆమె పాత్రను ప్రస్తావిస్తూ పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ఎన్నికలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**చట్టం నార్సింగి :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో గురువారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ఆకస్మికంగా పర్యటించారు ఈ సందర్భంగా వారు అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు చేయడం లేదని వెంటనే కొనుగోలు ప్రారంభించక పోతే కాంగ్రెస్ నాయకుల ఇండ్లను ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. రైతులు 15 రోజులుగా రోడ్లపై ధాన్యాన్ని ఆరబెడుతూ అకాల వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున ఎట్టి పరిస్థితుల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేని పక్షాన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు కేవలం జూబ్లీహిల్స్ ఎలక్షన్ కోసమే మంత్రులు పనిచేస్తున్నారు కానీ రైతులను పట్టించుకునే పరిస్థితిలో లేరని వారు మండిపడ్డారు 24 గంటల్లో కొనుగోలు ప్రారంభించక పోతే కలెక్టర్ ఆఫీస్ ను ముట్టడి చేస్తామని అధికారులను ఆయన హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి, నార్సింగి మండల బిఆర్ఎస్అధ్యక్షులు మైలారం బాబు, మాజీ ఎంపీపీ సబిత రవీందర్, మాజీ ఎంపిటిసి ఆకుల మల్లేశం, రణం శ్రీను, భాష నాయక్, భూపతి రాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**చట్టం నార్సింగి :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ యువ నాయకుడు ఈరప్ప ఓం ప్రకాష్ యాదవ్ తమ్ముడు ప్రశాంత్ యాదవ్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి క్రిష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ సబితా రవీందర్, మండల అధ్యక్షుడు బాబు, పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు.

# పోలీసు శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం విజయవంతం చేయండి

**చట్టం న్యూస్ జహీరాబాద్:** శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి శుభసందర్భంగా రాష్ట్రియ ఎక్త దివస్ నిర్వహించబడుతుంది. ఇందులో భాగంగా జహీరాబాద్ పట్టణ కేంద్రంలో జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి MRHS గ్రౌండ్ వరకు నేడు అక్టోబర్ 31 న ఉదయం 7 గంటలకు జహీరాబాద్ పోలీస్ శాఖ వారి సమక్షంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో సామజిక ఐక్యమత్యానికి ప్రతీకగా పట్టణ కేంద్రంలో ప్రభుత్వ అధికారులు,డాక్టర్స్,ఉపాధ్యాయులు,అడ్వకేట్స్, ప్రజా ప్రతినిధులు,యువకులు మరియు విద్యార్థులు, పట్టణ ప్రజలు అందరూ కలిసి విజయవంతం చేయాలని పట్టణ పోలీస్ శాఖ కోరారు..

# జహీరాబాదులో వీధికుక్కల స్వైరవిహారం

- **వామ్మో శునకాలు..కానరాని అధికారులు**
- **పాదచారులపై వరుస దాడులు**
- **కుక్క కాటుకు ప్రజలు బలి అవుతున్న అధికారులు మౌనం**



చట్టం న్యూస్ జహీరాబాద్: మున్సిపల్ పట్టణ పరిధిలోని పలు వీధుల్లో, కాలనీల్లో, ప్రజలను శునకాల వల్ల భయం పట్టి పీడిస్తోంది. అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. ప్రతి గల్లీలో శునకాల బెడద రోజు రోజుకి పెరుగుతోంది. ప్రతి వీధిలో శునకాలు పాదచారులపై, దాడులు చేసి విచక్షణ రహితంగా కరుస్తున్నాయి. అంతే కాకుండా వాహనాలపై వెళ్ళే వాహనదారులపై, కుక్కల బౌయ్ బౌయ్ అంటున్నాయి. దీంతో ఇంటిలో నుండి ప్రజలు, పిల్లలు బయటకు రావాలంటేనే జనం భయపడుతున్నారు. మున్సిపల్ అధికారులను పలు మార్లు ఫిర్యాదు చేసిన కూడా అధికారులు మాత్రం మౌనంగా ఉండిపోతున్నారు. మరికొందరు డాగ్ క్యాచింగ్ సిబ్బంది రావడం లేదని స్థానికులు వాపోతన్నారు. ఏఎమ్ హెచ్, అధికారులు ఇలాంటివి ఎన్ని జరిగినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. పూర్తిగా వాక్సిన్ కూడా అందుబాటులో లేకపోవడం ఒక ప్రాంతం వారు మరో ప్రాంతానికి వెళ్లాల్సి వస్తుంది. ఇటు అధికారులు పూర్తి స్థాయిలో ఈ విషయం పై స్పందించి తగు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ఇలా ఉండగా అన్ని బస్తీ,మరియు ఏరియా దవఖానాల్లో కుక్క కాటుకు వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని మరికొందరు బాధితులు, ప్రజలు ప్రభుత్వానికి కోరుకుంటున్నారు.

# మాజీమంత్రి హరీశ్ రావును పరామర్శించిన కవిత



**చట్టం మెదక్ ప్రతినిధి :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి నేపథ్యంలో పలువురు నేతలు కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వరుసగా వస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కవిత తన భర్త అనిల్‌తో కలిసి హరీశ్‌రావు నివాసానికి వెళ్లారు. వారు ముందుగా సత్యనారాయణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హరీశ్‌రావు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ బాధలో భాగస్వామ్యం అవుతూ, ధైర్యంగా ఉండాలని కవిత అభ్యర్థించినట్లు సమాచారం. ఈ సందర్శన పూర్తిగా వ్యక్తిగతంగా జరిగినప్పటికీ, రాజకీయ వర్గాల్లో ఇది పెద్ద చర్చకు దారితీసింది. గత కొంతకాలంగా హరీశ్‌రావు, కవిత మధ్య రాజకీయ విభేదాలు స్పష్టంగా కనబడుతున్నాయి. ముఖ్యంగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అక్రమాల విషయంలో కవిత హరీశ్‌రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఇరువురి మధ్య మాటల యుద్ధం చెలరేగి, బీఆర్ఎస్ అంతర్గతంగా కూడా కలకలం రేపింది. ఈ నేపథ్యంలో కవిత తాజా పరామర్శ రాజకీయ వర్గాల్లో మళ్లీ కొత్త ఊహాగానాలకు తావిచ్చింది. పార్టీ లోపల ఉన్న విభేదాలు చల్లబడుతున్నాయా? లేక ఇది కేవలం మానవతా దృక్పథంలోనూ జరిగిన చర్యనా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పరిశీలకుల అభిప్రాయం ప్రకారం, కవిత పర్యటన వ్యక్తిగతమైనదే అయినప్పటికీ, బీఆర్ఎస్‌లోని అంతర్గత వాతావరణం మారుతోందనే సంకేతంగా దీనిని చూడవచ్చని అంటున్నారు. ఎన్నికల తర్వాత పార్టీని బలోపేతం చేయడానికి కవిత, హరీశ్‌రావు వంటి ప్రముఖ నేతల మధ్య మళ్లీ సమన్వయం అవసరమని భావిస్తున్నారు. హరీశ్‌రావు కూడా కవిత పట్ల సానుకూల ధోరణి ప్రదర్శించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిణామం బీఆర్ఎస్‌లో కొత్త ఐక్యతకు దారితీయవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# తూప్రాన్ నుండి శబరిమల వరకు అయ్యప్ప స్వాములు పాదయాత్ర





- **పాదయాత్ర ప్రారంభించిన అయ్యప్ప దేవాలయం గురుస్వామి సిహెచ్.శ్రీనివాస్ గౌడ్**

**చట్టం న్యూస్ శివ్వంపేట :** తెలంగాణ రాష్ట్రంలోనే మరో శబరిమలగా సుప్రసిద్ధమైన పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ శివారులోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో మాలాధారణ ధరించిన ఏడుగురు అయ్యప్ప స్వాములు గురువారం నుండి తూప్రాన్ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానం వరకు పాదయాత్రను చేపట్టారు, మొదటగా అయ్యప్ప స్వామి దేవాలయంలో దేవాలయం గురుస్వామి చిన్నలింగు శ్రీనివాస్ గౌడ్ గురుస్వామి, బజార్ రూపేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడులు కట్టుకొని పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర కార్యక్రమానికి గురుస్వామి మామిండ్ల యాదగిరి నిర్వహణ చూస్తున్నారు, ఈ సందర్భంగా తూప్రాన్ 3 అయ్యప్ప స్వామి దేవాలయం గురుస్వామి చిన్నలింగు శ్రీనివాస్ గౌడ్ గురుస్వామి, రూపేష్ గురుస్వాములు మాట్లాడుతూ, శబరిమల సన్నిధానంలో నెలకొని ఉన్న శబరిగిరీషిని దీవెనలతోనే తూప్రాన్ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ఏడుగురు అయ్యప్ప స్వాములు పాదయాత్ర ప్రారంభించడం గొప్ప విశేషమని వారు అభిప్రాయపడ్డారు, ఈ అయ్యప్ప స్వాముల పాదయాత్ర ఈనెల 30 నుండి తూప్రాన్ నుండి మొదలై డిసెంబర్ 8వ తేదీ వరకు శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానం కు చేరుకుంటారని అంటున్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని తూప్రాన్ అయ్యప్ప స్వామి దేవాలయం గురుస్వామి చిన్నలింగు శ్రీనివాస్ గౌడ్ ఆశీస్సులతో ప్రారంభించారు. పాదయాత్ర మొదలుపెట్టిన అయ్యప్ప స్వాములకు దారి పొడవునా అనేకమంది భక్తులు స్వామి పాదం చేసుకోవడం జరిగింది. ఈ పాదయాత్రలో చాప కనకరాజు గురుస్వామి, బక్క శివ గౌడ్ స్వామి తో పాటు మరో ముగ్గురు అయ్యప్ప స్వాములు ఉన్నారు.

# బీసీ విద్యార్థి దీక్షకు మద్దతు తెలిపిన బీసీ జేఏసీ



**చట్టం కోరుట్ల :** రాజ్యసభ సభ్యులు, బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణన్న ఆధ్వర్యంలో హైదాబాద్ లోని లకిడికాపూల్ అశోక హోటల్లో బీసీ సంఘాలు,కులసంఘాలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ నవంబర్ 4వ తేదీన నుంచి 8 వ తేదీ వరకు ఏర్పాటు చేసిన బీసీ విద్యార్థి దీక్షకు సంబందించిన పోస్టర్లను ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 42./. రిజర్వేషన్లు సాధన కొరకై బీసీ విద్యార్థి జేఏసీ ఏర్పాటు చేసిన బీసీ విద్యార్థి దీక్షకు బీసీ జేఏసీ పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని, ఈ కార్యక్రమానికి బీసీ విద్యార్థిని, విద్యార్థులు కుల, ప్రజాసంఘాల నాయకులు, కవులు, కళాకారులు, సబ్బండ వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ సత్యం, బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మెన్ దాసరి ఉషా, బీసీ మహిళా నాయకురాలు దీపాదేవి గౌడ్, బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనతుల రామ్మూర్తి గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనగంటి రాజునేత, జాతీయ బీసీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ, బీసీ రాష్ట్ర నాయకులు అడ్వకేట్ జక్కుల వంశీ కృష్ణ, బీసీ రాష్ట్ర నాయకులు కొండ దేవయ్య, సతీష్, రాందేవ్, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డా..జంపాల రాజేష్, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చేరాల వంశీ, బీసీ విద్యార్థి జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిండ్ల రవికుమార్, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి నూకల మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రేరణనిచ్చిన మున్సిపల్ కమిషనర్



**చట్టం / ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి పట్టణంలోని 4వ వార్డు పరిధిలోని బాలాజీ నగర్ తండాలో గురువారం మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. కొందరు లబ్ధిదారులు ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించకపోవడంతో, కమిషనర్ వారి ఇళ్ల వద్దకు స్వయంగా వెళ్లి కారణాలు తెలుసుకున్నారు. ఇళ్ల పనులు తక్షణమే ప్రారంభించాలంటూ స్పష్టమైన సూచనలు చేశారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇళ్ల నిర్మాణం ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో 4వ వార్డు ఆఫీసర్ రాజిరెడ్డి, బిల్ కలెక్టర్ రుడావత్ నరేష్ 5వ వార్డు ఆఫీసర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కుండపోత వర్షానికి కుప్పకూలిన మట్టిగోడ... వృద్ధురాలి దుర్మరణం



**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** గూడూరు మండలం గాజుల గట్టు గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన కుండపోత వర్షం ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. రాత్రి వేళ గాఢ నిద్రలో ఉన్న కోలా రామక్క భర్త నరసయ్య వయసు (65) అనే వృద్ధురాలిపై మృత్యువు వర్ష రూపంలో విరుచుకుపడింది. ఆమె నివాసముంటున్న పూరి గుడిసె మట్టి గోడ, వాన దెబ్బకు తట్టుకోలేక ఒక్కసారిగా కుప్పకూలింది. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆ మట్టిగోడ నిద్రిస్తున్న రామక్కపై పడింది. భారీ మట్టి పెళ్లల కింద చిక్కుకుపోయిన ఆమె, బయటకు వచ్చే అవకాశం లేక అక్కడికక్కడే అశువులు బాసింది. తెల్లవారిన తర్వాత ఈ ఘోరం వెలుగులోకి రావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నిన్నటి వరకు కళ్ళెదుట తిరిగిన రామక్క, నేడు ఆ మట్టి గోడల కిందే మట్టి సమాధి కావడం చూసి గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రకృతి ప్రకోపానికి పేదరాలి ప్రాణం గాలిలో కలిసిపోవడం ఆ గ్రామంలో తీరని వేదనను మిగిల్చింది. ఈ ఘటన, వర్షాకాలంలో మట్టి ఇళ్లల్లో నివసించే బడుగు జీవుల భద్రతపై మరోమారు ప్రశ్నార్థకంగా నిలిచింది.

# దివ్యాంగుల పరికరాలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం – రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్లు, ఎలక్ట్రానిక్ స్కూటీలు, మరియు పరికరాలు అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆ వాగ్దానాన్ని నెరవేర్చలేదని దివ్యాంగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఆరు నెలల క్రితం దివ్యాంగుల కార్పొరేషన్ ఆధ్వర్యంలో అర్హులైన దివ్యాంగుల నుండి ఆన్లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసి, అర్హులైన వారికి పరికరాలు పంపిణీ చేస్తామని అధికారికంగా ప్రకటించారు. అయితే ఇంతవరకు ఒక్క దివ్యాంగుడికి కూడా పరికరాలు అందజేయకపోవడంతో అసంతృప్తి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ మాట్లాడుతూ, "వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను స్వయంగా కలిసి ఈ అంశంపై ప్రశ్నించాం. ఆయన రెండు మూడు నెలల్లో పరికరాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు" అని తెలిపారు. అశోక్ డిమాండ్ చేస్తూ, "కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన దివ్యాంగులందరికీ పరికరాలు అందించాలి. జూబ్లీహిల్స్ నికల్లో మాయమాటలు చెప్పి ఓట్లు అడగడం కాదు —— దివ్యాంగులకు నిజమైన న్యాయం చేయాలి. దివ్యాంగుల సొమ్ముతో కూర్చునే చైర్మన్ పదవిని గౌరవించాలంటే, బాధ్యతగా వ్యవహరించాలి" అని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సుధాకర్, సురేష్, అనిల్, మల్లేశం, శెట్టి నరసింహులు, చల్ల పద్మ, రెడ్డి శ్రీనివాస్, ఏ. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉండండి

- ధాన్యం కొనుగోలులో ప్రత్యేక శ్రద్ధ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం మెదక్ ప్రతినిధి :** ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోళ్ల కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని.. రైతులకి ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం హవేలీఘన్పూర్ మండలం శాలిపేట్ గ్రామంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఇప్పటివరకు జిల్లాలో 10, 530 మెట్రిక్ టన్నుల ధాన్యం. కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంట నష్టం కాకుండా... అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి... ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తేమ శాతం చూసి కొనుగోలు చేయాలనీ. వర్షం వల్ల పూర్తిగా తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్ లకు తరలించాలన్నారు. వాతావరణ దృష్ట్యా....రైతులు కూడా తేమ శాతం వచ్చాక నే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలాన్నారు కొద్దిగా తడిసిన ధాన్యం అరబెట్టుకునేందుకు టార్పాలిన్ లను ఇచ్చి రైతులకు సహకరించాలన్నారు. నవంబర్ మొదటి వారం లో ఇంకా ఎక్కువ దాన్యం వచ్చే అవకాశం ఉంటుందని... ఈలోగా కేంద్రాలలో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో... వేగవంతంగా జరగాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో. అధికారులు కూడా అంతే శ్రద్ధగా...బాధ్యతగా విధులు నిర్వహించాలని ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిపిఓ, స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ పర్యవేక్షణ చేయాలని... ప్రతి కేంద్రంలో మూమెంట్ రిజిస్టర్ పక్కాగా నిర్వహణ జరిగేలా చూడాలన్నారు. అలాగే ప్రతి కేంద్రంలో ఫ్లెక్సీ పైన రాష్ట్ర, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లు తప్పక ప్రదర్శించాలన్నారు. ట్రాక్ షీట్ అప్డేషన్ ఎప్పటికప్పుడు జరగాలని.ప్రతి కేంద్రంలో కనీస మౌలిక వసతులు ఉండాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన అన్ని ధాన్యం కేంద్రాలలో... కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని... ప్రాపర్ గా అన్ని ప్రక్రియల నిర్వహణ సరిగ్గా ఉండాలని... నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**చట్టం రామాయంపేట :** రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఫిర్యాదుదారు రాగుల అనిత పోలీస్ స్టేషన్ కు వచ్చి లిఖిత పూర్వకంగా దరఖాస్తు దాఖలు చేశారు. గురువారం నాడు ఉదయం 30న ఉదయం 7:00 గంటలకు తన భర్త రాగుల మోహన్ (38) సంవత్సరాలు వ్యవసాయం చేస్తుంటాడు. అదే గ్రామస్థుడు కాసుల బాలయ్య ఇద్దరూ పనుల కోసం తమ పౌల్ట్రీ ఫారమ్ కు వెళ్లారని ఆమె తెలిపారు. తరువాత ఉదయం 9.00 గంటలకు ఆమె బావ అన్నయ్య లింగయ్య ఆమెకు ఫోన్ చేసి,పౌల్ట్రీ ఫారమ్ కరెంట్ మీటర్‌లో కరెంట్ సరఫరా లేకపోవడం వల్ల, ఆమె భర్త స్తంభం నుండి వస్తున్న ఎడమ చేతితో సర్వీస్ వైర్‌ను పట్టుకుని గమనించాడని పేర్కొన్నారు. ఆపై ప్రమాదవశాత్తు ఎడమ చేతి అరచేతి మరియు వేళ్లకు విద్యుత్ షాక్ తగిలి పడిపోయాడని తెలిపారు. వెంటనే ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, డ్యూటీ డాక్టర్ గమనించి ఆమె భర్త మరణించినట్లు ధ్రువీకరించినట్లు పేర్కొన్నారు. అనంతరం అతని మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ గదిలో ఉంచారు. చివరికి ఆమె భర్త స్తంభం నుండి వస్తున్న ఎడమ చేతితో సర్వీస్ వైర్‌ను పట్టుకుని ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించాడని భార్య తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలియపరచారు.

## నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన ఎంపీడీవో



**చట్టం రామాయంపేట :** నిజాంపేట మండలం పరిధిలోని నార్లపూర్ గ్రామంలో గురువారం రోజున ఎంపీడీవో రాజిరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల తోపాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ రకం ధాన్యానికి 2869 రూపాయలు,బీ రకం ధాన్యానికి 2369 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అలాగే నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను సందర్శించారు. ఇండ్ల పనులకు సంబంధించిన బిల్లులు దశలవారీగా బ్యాంకులో జమ అవుతాయని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కలిసిన బోథ్ విడిసి నాయకులు



**చట్టం, బోథ్ :** బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ఫైర్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ బోథ్ విడిసి నాయకులు గురువారం మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి చొరవతో హైదరాబాద్ సెక్రటేరియట్ లోని సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి ని కలిసి వినతి పత్రం అందించారు. బోథ్ ప్రాంతంలో కాటన్ ఇండస్ట్రీస్ అధికంగా ఉన్నాయని ప్రతి వేసవిలో అగ్ని ప్రమాదాలు అనేకం జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ విడిసి అధ్యక్షుడు అల్లకొండ పోతున్న, రమాకాంత్ సాయి గౌడ్, గొర్ల రాజు, నరసింహ దాసు ఉన్నారు.

## సోనాలలో స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపార యజమానులు



**చట్టం, బోథ్ :** సోనాల మండల కేంద్రంలో గురువారం రైతులకు మద్దతుగా వ్యాపార సంస్థ యజమానులు స్వచ్ఛందంగా బంద్ పాటించి రైతులకు మద్దతుగా నిలవడం జరిగింది. సందర్భంగా మాజీ ఎంపీపీ, బి ఆర్ఎస్ నేత, తుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక మాటపై సోనాల బంద్ పిలుపు ఇవ్వగానే సంపూర్ణ బంద్ పాటించిన వ్యాపార యజమానులకు, ఆటో కార్మికులకు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, బోథ్ , సోనాల రైతులకు, యజమానులకు ఎటువంటి సమస్య వచ్చినా మీ వెంటే ఉంటామని ఎవరు అధర్య పడద్దని, ఈ బంద్ వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగితే క్షమించాలి అన్నారు. రైతులకు అండగా నిలిచిన బిఆర్ఎస్ నాయకులపై, రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టడం హేమమైన చర్యని, షాపుల యజమానులకు అండగా ఉంటామని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై ప్రేమ ఉంటే సోనాల మండల కేంద్రంలో వెంటనే సోయా మరియు మక్కల కొనుగోలు ప్రారంభించాలని, రైతులపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం గ్రామ కమిటీ ఎన్నికలు

**గ్రామ కన్వీనర్‌గా రవికుమార్**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం వేములపల్లి గ్రామంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో పైడిమల్ల రవికుమార్‌ను గ్రామ కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కార్యవర్గ సభ్యులుగా కొత్తూరు సురేష్, పెంట నాగరాజు, కొత్తూరు రాజు, ఎం. రమేష్‌లను నియమించారు. మండల కన్వీనర్ బండారు కుమార్ యాదవ్, కోకన్వీనర్ బత్తిని బాబు, మండల కమిటీ సభ్యుడు సమ్మయ్య ఈ నియామకాలను ప్రకటించారు. కొత్తగా ఎన్నికైన గ్రామ కన్వీనర్ రవికుమార్ మాట్లాడుతూ, "సమాచార హక్కు చట్టం ప్రజల చేతుల్లో ఉన్న బ్రహ్మాస్త్రం. ఈ చట్టం ద్వారా అవినీతి అధికారులను ప్రశ్నించే ప్రజా గొంతుకగా పనిచేస్తాను. గ్రామ స్థాయిలో ఆర్‌టీఐ చట్టాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తాను" అని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి గ్రామ కన్వీనర్‌గా ఎన్నిక చేసిన మండల కన్వీనర్, మండల కమిటీ సభ్యులకు రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## గంట కళావతి పరమర్శ



**చట్టం/పరకాల:** పరకాల పట్టణానికి చెందిన సూర లక్ష్మి బుధవారం మృతి చెందారు. కాగా గురువారం బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి విషయం తెలుసుకుని లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## న్యాయస్థాన ఏర్పాటుకు తొలి అడుగులు

**ప్రజల న్యాయసేవల కష్టాలు తీరనున్నాయి**



**చట్టం: శంకరపట్నం :** శంకరపట్నం మండల కేంద్రంలో కోర్టు ఏర్పాటు దిశగా ప్రక్రియ వేగం అందుకుంది. మండలంలో న్యాయస్థానం ఏర్పాటు కోసం హైకోర్టుకు సమర్పించిన వినతిపత్రంపై సానుకూల స్పందన లభించింది. హైకోర్టు ఆదేశాల మేరకు, కరీంనగర్ జిల్లా కోర్టు అధికారులు శంకరపట్నం పరిధిలో కోర్టు స్థాపనకు అనువైన భవనాలను పరిశీలించారు. హుజరాబాద్ సీనియర్ సివిల్ జడ్జ్ పి.బి. కిరణ్ కుమార్ గురువారం శంకరపట్నం మండలంలోని కేశవపట్నంలో కోర్టు ఏర్పాటు కోసం అనుకూలమైన భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కేశవపట్నంలో ఉన్న కొన్ని భవనాలు కోర్టు కార్యకలాపాలకు అనుకూలంగా ఉన్నట్లు గుర్తించాం. ఈ నెలాఖరులోగా పూర్తి వివరాలతో రిపోర్ట్ సమర్పిస్తాను" అని తెలిపారు. న్యాయస్థానం ఏర్పాటుతో స్థానిక ప్రజలు ఇకపై దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా న్యాయసేవలను సులభంగా పొందగలరని అధికారులు తెలిపారు. ప్రస్తుతం మండల పరిధిలోని ప్రజలు చిన్న చిన్న కేసుల నిమిత్తం కూడా హుజురాబాద్ లేదా కరీంనగర్‌కు వెళ్ళాల్సి వస్తున్న నేపథ్యంలో, ఈ కోర్టు ఏర్పాటు వారికి ఎంతో ఉపశమనం కలిగించనుంది. పరిశీలన కార్యక్రమంలో తాసిల్దార్ సురేఖ, ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్, కార్యదర్శి నర్సయ్య, న్యాయవాదులు బొంగోని హరికృష్ణ గౌడ్, కనకం దేవయ్య, షబానా, కోరిమి నరసింహస్వామి, అనిల్ కుమార్, శ్రీనివాస్, హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అరుణ్, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, బండారు తిరుపతి, బొంగోని అభిలాష్ గౌడ్, మొలంగూరి సదానందం, బొజ్జ చంద్రమౌళి, రాజకుమార్, హిసాముద్దీన్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు. న్యాయస్థానం ఏర్పాటుతో శంకరపట్నం మండలం న్యాయ పరిపాలనలో మరొక కీలక మైలురాయిని చేరుకోబోతోందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గొప్ప స్వాతంత్ర సమర యోధులు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

భారతదేశ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన భారత దేశపు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, మొదటి హోమ్ మంత్రి, ఉప ప్రధాని, ప్రముఖ న్యాయవాది, స్వరాజ్య ఏకీకరణ కు కృషి చేసిన గొప్ప జాతీయవాది, భారతదేశ ఉక్కుమనిషిగా పేరొందిన ధైర్యశాలి, సర్దార్ వల్లభాయ్ పటేల్.గుజరాత్ రాష్ట్రంలోని నాడియార్ లో జువేరీబాయ్ ,లాడ్ బాయ్ దంపతులకు 1875 అక్టోబర్ 31 న జన్మించిన పటేల్ ప్రముఖ స్వాతంత్ర సమరయోధు డే కాక, స్వాతంత్ర్యానంతరం హైదరాబాద్, జునాగఢ్, కాశ్మీర్ వంటి 565 స్వదేశీ సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి గట్టి కృషిచేసి దేశంలో ప్రముఖుడిగా పేరుగాంచాడు. రాచరిక రాష్ట్రాల ఏకీకరణ అనేది ప్రపంచ చరిత్రలో ఒక అద్భుతంగా చెప్పవచ్చు, ఎందుకంటే ఇది మన దేశం యొక్క రక్తరహిత విప్లవం గా చెప్పుకోవచ్చును. ఏకీకరణ కోసం అతనికి లోహపురుష్, బిస్మార్క్ ఆఫ్ ఇండియా గా బిరుదు ఇవ్వబడింది. ఏ దేశానికైనా బలం ఆదేశం యొక్క ఐక్యత లోనే ఉంటుంది. వివిధ మతాలు, భాషలు, ప్రాంతాలు, కులాలు, వర్గాలు ఉన్న మన దేశంలో మన సామరస్య జీవన విధానమే దేశ ఐక్యతను ప్రతిబింబిస్తుంది. ఇంగ్లాండ్ లో బారిష్టరు పట్టా పుచ్చుకొని భారత దేశానికి తిరిగి వచ్చిన తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ మహాత్మా గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న జాతీయోద్యమంలో పాల్గొన్నాడు. బార్డొ లీలో జరిగిన సత్యాగ్రహ ఉద్యమానికి నాయకత్వం వహించి, విజయవంతం చేసినందుకు దేశ ప్రజల దృష్టిని ఆకర్షించాడు. 1931 లో భారత జాతీయ కాంగ్రెస్ సభకు అధ్యక్షత వహించిన అతడు భారత రాజ్యాంగ రచనలో అతి ముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మన్ గా వ్యవహరించాడు. కొన్ని సంవత్సరాలు అహ్మదాబాదులో న్యాయవాద వృత్తిని చేపట్టిన ఆయనకు 1909 లో తన భార్య ఝువెర్బా కేన్సర్ వ్యాధితో మరణించిన సందర్భంలో , కోర్టులో ఒక కేసు వాదిస్తుండగా తన భార్య మరణ వార్త విని చలించిపోయాడు. అప్పటినుండి మళ్లీ వివాహం చేసుకోకుండానే న్యాయవాద వృత్తిని చేస్తూనే పిల్లలను ప్రయోజకులను చేసి, దేశ సేవ కు అంకితమై జాతీయోద్యమంలో పాల్గొన్న గొప్ప పోరాటయోధుడు పటేల్.బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో ప్రభుత్వం విధించిన పన్నులకు వ్యతిరేకంగా కిసాన్ ఉద్యమం చేపట్టి విజయవంతం చేసినందుకు "సర్దార్ "అనే పేరు వచ్చింది. గాంధీజీ చేపట్టిన సహాయ నిరాకరణోద్యమంలో భాగంగా పాల్గొని దాదాపు 30 వేల మందితో 15 లక్షల రూపాయల విరాళాలు సేకరించడం, గుజరాత్ లో మద్యపాన నిషేధం, అస్పృశ్యత, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి నాడు.1947 నుండి 1950 వరకు అనేక పదవులు నిర్వహించిన ఆయన కొన్ని సందర్భాల్లో నెహ్రూ ప్రవచించిన సోషలిజాన్ని సైతం వ్యతిరేకించాడు. ఆనాటి కాలంలో కాశ్మీర్ అంశాన్ని ఐక్యరాజ్యసమితి కి నివేదిక ఇవ్వడంలో నెహ్రూ తో విభేదించి ,నివేదికను ఐక్యరాజ్యసమితికి సమర్పించ డం. అతని ధైర్యసాహసాలకు నిదర్శనం. అలాగే పాకిస్థాన్ కు 55 కోట్ల రూపాయల విరాళం ఇవ్వకూడదని వ్యతిరేకించినాడు. రాష్ట్రపతి ఎన్నికలలో నెహ్రూ, రాజగోపాల్ చారి వైపు మొగ్గు చూపగా, వల్లభాయ్ పటేల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ను ప్రతిపాదించి సఫలం కావడం జరిగింది. 1950 లో భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో జవహర్ లాల్ నెహ్రూ అభ్యర్థి కృపలానిని కాదని , పురుషోత్తమ దాస్ టాండన్ ను గెలిపించి నెహ్రూకు విరోదుదైనాడు.దేశ స్వాతంత్ర్యానంతరం 565 స్వదేశీ సంస్థానాలు భారతదేశంలో విలీనం చేస్తున్న క్రమంలో జమ్మూ కాశ్మీర్, జునాగఢ్, హైదరాబాద్ ఈ మూడు రాచరిక రాష్ట్రాలు భారతదేశంలో విలీనం కావడానికి నిరాకరించిన సందర్భంలో పటేల్ చాకచక్యం తో వ్యవహరించాడు. ఆ తర్వాత జునాఘడ్ రాజ్యంలో బారీ వ్యతిరేకత రావడంతో హిందుస్థాన్ నుండి నవాబు పారి పోవడం జరిగింది. కాశ్మీర్ రాజు హరి సింగ్ తన రాజ్యం బాధ్యతను సమీక్షించు కొని కాశ్మీర్ ను భారత దేశంలో విలీనం చేశాడు.కానీ చివరగా హైదరాబాద్ నిజాం ప్రభువు భారత్ లో కలపడానికి నిరాకరించినపుడు వల్లభాయ్ పటేల్ వెంటనే సైన్యాన్ని పంపించి నిజాం ను లొంగిపోవాలని హెచ్చరించాడు.. ఆ తర్వాత భారత్ లో విలీనం కావడం వల్ల మన దేశాన్ని కేంద్ర ,రాష్ట్రాల దేశం అని పిలవడం జరిగింది .అందుకే ప్రజలంతా ఐక్యత మరియు సమగ్రత తో ఉన్నంతవరకు ఏ దేశం అయినా సురక్షితం అని చెప్పవచ్చు. భారత్ లో బ్రిటిష్ వారు 200 సంవత్సరాలుగా దేశాన్ని పాలించారు అంటే, దేశంలోనీ అన్ని రాష్ట్రాలు , రాచరిక రాష్ట్రాల మధ్య సమన్వయ లేకపోవడమే కారణంగా చెప్పవచ్చు . ఎలాంటి ఐక్యత లేనప్పుడు ఏ దేశం కూడా అభివృద్ధి సాధించలేదు.అందుకే దేశాన్ని ఐక్యత వైపు మళ్లించిన భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అతని జ్ఞాపకార్థం భారతదేశ రాజకీయ సమైక్యతకు కృషి చేసిన అతని సహకారానికి "రాష్ట్రీయ ఏక్తా దివస్'అనే పేరుతో 2014 సంవత్సరం నుండి అక్టోబర్ 31 న జాతీయ ఐక్యతా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గుజరాత్ లో నీ నర్మదా నది తీరాన సాదు బెట్ నుండి 3.2 కిలోమీటర్ల దూరంలో వడోదర వద్ద చిన్న దీవి లో ప్రపంచంలోనే అతి ఎత్తైన 182 మీటర్ల ఎత్తులో (597అడుగులు) సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసే ,అక్టోబర్ 31, 2018 సంవత్సరంలో పటేల్ 143 జయంతి సందర్భంగా దాన్ని ఆవిష్కరించి ,జాతికి అంకితం చేశారు.ఈ ప్రదేశం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందింది.



**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా.**
**9848445134.**
**(అక్టోబర్ 31--సర్దార్ వల్లభాయ్ పటేల్ 150జయంతి మరియు "రాష్ట్రీయ ఏక్తా దివస్ ",సందర్భంగా)**
**తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు.**

## పింఛన్‌దారులకు పెన్షన్ పెంపు చేయాలని డిమాండ్



**చట్టం, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పెన్షన్ల పెంపు గురించి ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం పట్ల దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లాడి జయరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో వృద్ధులు, వికలాంగులు, ముసలివారు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలు ఆశించిన విధంగా పెన్షన్ మొత్తాన్ని ప్రభుత్వం పెంచకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం అందిస్తున్న రూ.2000 పెన్షన్‌తో జీవనోపాధి నెట్టుకురావడం చాలా కష్టమైందని, దాన్ని కనీసం రూ.4000కి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేస్తూ, ఇప్పటికైనా ప్రభుత్వం పింఛన్ పెంపు నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేస్తే దళిత ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపట్టేలా చర్చలు జరపనున్నట్లు ఆయన హెచ్చరించారు.

## విజయవంతంగా ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం



**చట్టం అశ్వారావు పేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ సెంటర్ వారు ఏర్పాటు చేయగా ఉదయం 9 గంటల నుండి పరీక్షలు నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పురుషులు, మహిళలు, వృద్ధులు, పొగాకు మరియు మద్యం సేవించే వారు ఉచిత పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు ప్రజలకు క్యాన్సర్ ఎలా వస్తుంది. దాని మొదటి లక్షణాలు ఏమిటి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ ఉచిత శిబిరాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ప్రజల ఆరోగ్యాలను కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఆర్థిక సమస్యలు తొలగించడం కోసమే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన బసవతారకం హాస్పిటల్ యాజమాన్యానికి వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పెరిగిన ధరలకు తగ్గట్లు భత్యాలు సవరించాలని ఎంఈఓకు వినతి పత్రం

- వేతనాలు పెంచి, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని సిఐటియు డిమాండ్



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి: –** మధ్యాహ్న భోజన కార్యక్రమంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ..సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు గురువారం మండల విద్యాధికారి (ఎంఈఓ) మనోహర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో కార్మికుల జీవన స్థితిగతులు, వేతన సమస్యలు, పెండింగ్ బకాయిలు వంటి అంశాలు విస్తృతంగా చర్చించారు. డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ మాట్లాడుతూ... రోజురోజుకీ పెరిగిపోతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని గుడ్ల ధర, కట్టెల బిల్లలు, గ్యాస్ చార్జీలు తగిన విధంగా పెంచాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. అలాగే గత విద్యా సంవత్సరానికి, ప్రస్తుతానికి సంబంధించిన పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, ఈ వేతనాలు కార్మికుల కుటుంబ జీవనాధారానికి మద్దతుగా నిలుస్తాయని తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.18,000గా నిర్ధారించాలని, పిఎఫ్, ఈఎస్ఐ వంటి అవకాశాలు సమగ్రంగా అమలు చేయాలని సంఘం డిమాండ్ చేసింది. సేవ చేస్తున్న వారికి గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని వారు పేర్కొన్నారు. సంఘం ప్రతినిధులు సమగ్రంగా కార్మికుల సమస్యలను వివరించి, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.కార్మికుల గళం అధికారవర్గాల దృష్టికి చేరి, త్వరలో సానుకూల నిర్ణయం వెలువడాలని సిఐటియు నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాళ్లు చిట్టెమ్మ, సుమలత, కాజా బేగం, యాదమ్మ, రెహానా, లలితమ్మ, హసీనా, సాలీబి, శివమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చటం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం



**చట్టం అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా గృహప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంగోత్ నాగు-భార్గవి దంపతుల కొత్త ఇంటిని ప్రారంభించి వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ సొంత ఇంటి కలను నెరవేర్చడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వాళ్లకు జైలు శిక్ష



**చట్టం రామాయంపేట :** నిజాంపేట మండల పరిధిలో గల వాహనదారులు ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే ఎంతటి వారినైనా సరే వారి పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేసి కోర్ట్ లో ఫైన్ కట్టిన అనంతరం లేదా జైలు శిక్ష అనంతరం వాహనం ఇవ్వబడును. కావున ఎవ్వరు కూడా మద్యం సేవించి డ్రైవింగ్ చేయకండని ఎస్సై రాజేష్ తెలిపారు.

## నూతన ఎంపీడీవో ప్రీతి రెడ్డి ని సన్మానించిన బిజెపి నాయకులు



**చట్టం నార్సింగి :** నార్సింగి ఎంపీడీవో గా వచ్చిన ప్రీతి రెడ్డి గారిని బిజెపి నార్సింగి మండల శాఖ తరపున మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించడం జరిగినది అలాగే బదిలీపై వెళ్లిన ఆనంద్ గారిని కూడా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రీతి రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు చంద్రశేఖర్, నార్సింగి పట్టణ అధ్యక్షులు మైలారం నర్సింలు, సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ మైలారం లక్ష్మణ్, సీనియర్ నాయకులు బాలరెడ్డి, గురుపాదం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణకు పశువులకు టీకాలు



**చట్టం రామాయంపేట :** పశువులకు ముందస్తు టీకాలు వేయించడం ద్వారా మంచి ఆరోగ్యం సిద్ధిస్తోందని జిల్లా పశువైద్యాధికారి వెంకటయ్య అన్నారు. రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం, అక్కన్నపేటలో గురువారం నాడు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ప్రగతి ధర్మారంలో జిల్లా పశు వైద్య అధికారి ఆకస్మిక పర్యవేక్షణ చేసి, టీకా రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య అధికారి మాట్లాడుతూ పాడి పశువులకు ప్రభుత్వం ఉచితంగా అందించే టీకాలను రైతులు విధిగా వేయించుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వచ్చేనెల 14 వరకు ఈ టీకాల కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. టీకాలు వేయించుకోవడం రైతులు తమ బాధ్యతగా స్వీకరించాలని తెలిపారు. అనంతరం పశువైద్యాధికారి పి.శ్రీనివాస్ మాట్లాడుతూ పాడి పశువులకు టీకాలు వేయడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి పాల దిగుబడి పెరుగుతుందని తెలిపారు. 65 తెల్ల పశువులకు 191 నల్ల పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాఫ్ అసిస్టెంట్లు రాజు, శ్రీనివాస్, ఓఎస్ వెంకట్, గోపాలమిత్రలు ఎం.శ్రీనివాస్, యాదగిరి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ నిత్య జీవితంలో భాగంగా కావాలి

- ప్రతి అంశాన్ని మానవీయ కోణంలో చూడాలి
- శతాబ్దాలుగా నీతి, నిజాయతీల ఆవశ్యకత భారతీయ ఆత్మలో మమేకమై ఉంది
- సాంకేతికత వినియోగంతో పారదర్శకత, సులభతర సేవలు
- దోషులను పట్టుకోవడమే కాదు — తప్పులను ముందుగానే నివారించడమే నిజమైన విజిలెన్స్
- సింగరేణి లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో విజిలెన్స్ డీజీ శిఖా గోయల్



**చట్టం రామగుండం :** ప్రతీ వ్యక్తి కేవలం వృత్తి జీవితంలోనే కాకుండా నిత్య జీవితంలోనూ నీతి, నిజాయతీల అత్యున్నత ప్రమాణాలను పాటించినప్పుడే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేయడమే కాకుండా ప్రజలకు పారదర్శక సేవలు అందించడం సాధ్యమవుతుందని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్, ఎక్స్ అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్ పేర్కొన్నారు. భారతీయ ఇతిహాసాలతోపాటు శతాబ్దాలుగా వస్తున్న వారసత్వ విలువల్లోనూ సత్య, ధర్మ మార్గంలో వెళ్లాల్సిన ఆవశ్యకతను ప్రబోధించిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విజిలెన్స్ వారోత్సవాలను కేవలం వారం రోజులకు పరిమితం చేయకుండా అన్ని రోజులు కూడా నిబద్ధతతో పనిచేయాలన్నారు. నీతి, నిజాయతీ, పారదర్శకత పాటించడం వల్ల కష్టాలు మాత్రమే మిగులుతాయని, పనులు పూర్తి కావన్న అపనమ్మకాన్ని దూరం చేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రతీ అంశాన్ని మానవీయ కోణంతో చూడాలన్నారు. నిజాయతీతో పనిచేయడం ద్వారా ఢిల్లీ మెట్రో రైలును సకాలంలో, తక్కువ ఖర్చుతో పూర్తి చేయగలమని శ్రీధరన్ నిరూపించారని, సహకార రంగంలో పారదర్శకతను పాటించడం ద్వారా అమూల్ ద్వారా క్షీర విప్లవాన్ని సృష్టించిన కురియన్లు కూడా నైతిక విలువలకు గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. ఇలా ఎందరో వ్యక్తులు నిజాయతీతో సేవలు అందించి ప్రజల మన్ననలు అందుకున్నారని తెలిపారు. అదే సమయంలో నిజాయతీగా ఉంటూ పనులు చేయకపోవడం కూడా నేరమే అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పౌరులకు పారదర్శక సేవలు అందించడం ద్వారా అవినీతిని కట్టడి చేయడానికి ఆస్కారం ఉంటుందన్నారు. విజిలెన్స్ అంటే ప్రతీ ఒక్కరినీ నేరస్థులుగా చూడటం, నేరస్థులను పట్టుకోవడం కాదని, నేరం జరగకుండా, ఎవరూ నేరం చేయడానికి సిద్ధపడకుండా పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయడమే విజిలెన్స్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. నిజాయతీగా పనిచేసిన వారి గొప్పతనం గురించి సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని, ఆత్మ సంతృప్తి కోసం అంతరాత్మను వంచించుకోకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించే అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ.. సింగరేణి 136 ఏళ్ల ప్రస్తానంలో సాధించిన విజయాలను, సింగరేణి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో చేపడుతున్న విస్తరణ ప్రణాళికలను, సింగరేణిలో మహిళా సాధికారత కోసం చేపట్టిన చర్యలను వివరించారు. అనంతరం శిఖా గోయల్ను ఘనంగా సన్మానించారు. సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి వెంకన్న, జీఎం(కోఆర్డినేషన్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**చట్టం న్యూస్, శివ్వంపేట :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, తండ్రి తన్నీరు నారాయణరావు, రెండు రోజుల క్రితం అనారోగ్య కారణాల వల్ల మరణించిన విషయం అందరికీ తెలిసిందే, విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పెంజర్ల నరసింహ యాదవ్, బజారు ప్రవీణ్ రెడ్డి, తదితరులు కలిసి గురువారం నాడు హైదరాబాద్ నగరంలోని మాజీ మంత్రి తన్నీరు. హరీష్ రావు, ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు, తండ్రి నారాయణరావు, చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు పెంజర్ల నరసింహ యాదవ్, ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు,తండ్రి నారాయణరావు, ఆకస్మికంగా మరణించడం చాలా బాధాకరమని వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు, వారితో మాట్లాడుతూ. తన తండ్రి మరణించడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. తన తండ్రి మరణ వార్త విని పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త తమ ఇంటికి వచ్చి తనకు తోడుగా ఉండడం ధైర్యం కల్పిస్తుంది అన్నారు.

## నష్టపోయిన రైతులను పరామర్శించిన మనాలి ఠాకూర్



**చట్టం రామగుండం :** రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ అంతర్గం మండలంలోని పొట్యాల గ్రామంలో పర్యటించారు.నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిపోయిన వడ్ల పంటలను పరిశీలించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆమె, రైతులకు ఎల్లప్పుడూ అండగా రాజ్ ఠాకూర్ ఉంటారని హామీ ఇచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తామని మనాలి రాజ్ ఠాకూర్ తెలిపారు.

## కార్తీకమాస ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే సిండే



**చట్టం బిచ్కుంద;** కార్తీకమాసం పవిత్ర సందర్భంగా బిచ్కుంద మండలంలోని దైవలేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే శివాలయ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా హన్మంత్ షిండే మాట్లాడుతూ, కార్తీకమాసంలో భగవంతుని ఆరాధన చేయడం అత్యంత పుణ్యఫలదాయకమని, ప్రతి ఒక్కరూ ఈ పవిత్ర మాసంలో శివారాధన ద్వారా మనసుకు శాంతి, కుటుంబానికి ఐశ్వర్యం లభిస్తాయని తెలిపారు. స్థానిక భక్తులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి వాతావరణంలో పూజల్లో భాగమయ్యారు. ఈ కార్యక్రమం లో బిచ్కుంద పట్టణ అధ్యక్షులు అవార్ శ్రీనివాస్, మాజీ మార్కెట్ ఛైర్మెన్ నాల్చర్ రాజు, సొసైటీ వైస్ ఛైర్మెన్ యాదవ్ రావు, డాక్టర్ రాజు, మాజీ సర్పంచ్ మారుతీ, సంజు దేశాయ్, చింతల్ ప్రకాష్, నాగేష్, నారం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పాత్రపై అవగాహన

**వ్యాసరచనలో విజేతలకు బహుమతులు**



**చట్టం న్యూస్ బాన్సువాడ :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బాన్సువాడ ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాలలో ASR ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'సమాజంలో పోలీసుల పాత్ర' అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణ సీఐ తుల శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్నప్పటి నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని చదువులో ముందుకు సాగాలని సూచించారు. బాలికల కోసం చట్టపరమైన రక్షణలు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కుటుంబ లేదా వ్యక్తిగత సమస్యలైనా పోలీసులను సంప్రదించడానికి వెనుకాడవద్దని, పోలీసులు ప్రజలకు అండగా ఉంటారని చెప్పారు. తరువాత విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి రాథోడ్ అనిత, ద్వితీయ బహుమతి అక్షర, తృతీయ బహుమతి విజయశ్రీ దక్కించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయభారతి, ASR ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అయ్యాల సంతోష్, ఉపాధ్యాయులు భారతి, అనసూయ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణతో మహిళలకు ఉపాధి అవకాశాలు



**చట్టం / ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల గ్రామంలో మహిళ సాధికారతకు తోడ్పడే కార్యక్రమంగా జలజీవన్ మహిళ సాధికారత సంస్థ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు గురువారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వెంకటపతి రాజు మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతో అవసరం. ఉచితంగా కుట్టుమిషన్ నేర్పించడం ద్వారా మహిళలు తమ కుటుంబానికి ఆర్థిక బలంగా నిలుస్తారన్నారు. జలజీవన్ మహిళ సాధికారత సంస్థ జిల్లా కోఆర్డినేటర్ అంజమ్మ మాట్లాడుతూ గ్రామంలోని 25 మంది మహిళలకు నెలరోజులపాటు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ఇచ్చాం. శిక్షణ పూర్తయిన వారికి గుర్తింపుగా సర్టిఫికెట్లు అందజేస్తున్నాం. ఈ సర్టిఫికెట్ మహిళలకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందడంలో దోహదపడుతుందని తెలిపారు. ఈ శిక్షణను ట్రైనర్ వరాలక్ష్మి అందించగా, కరోబర్ కృష్ణమూర్తి, శిక్షణ పొందిన మహిళలు పోచవ్వ, హారిక, బబ్బి, మహేశ్వరీ, అఖిల తదితరులు పాల్గొనీ, ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## వరంగల్ హన్మకొండలని నిండా ముంచిన మొందా తుఫాన్

వరంగల్, హన్మకొండ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు ప్రజలకు కష్టాలను తెచ్చిపెట్టాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల ప్రభావంతో దాదాపు 100 కాలనీలు నీట మునిగాయి.వివిధ చెరువులు గండి పడటంతో హన్మకొండ వరంగల్ లోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. బొంది వాగు ఉధృతంగా ప్రవహించడంతో సమ్మయ్య నగర్, గోకుల్ నగర్, సంతోషిమాత కాలనీ, పరిమళ కాలనీ, కాకతీయ కాలనీ, రాయపుర ప్రాంతాల్లో నీరు చొచ్చుకుపోయింది. హన్మకొండ హంటర్ రోడ్‌లోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ పూర్తిగా నీట మునిగిపోవడంతో 200 మంది విద్యార్థులు చిక్కుకున్నారు. రెస్క్యూ బృందాలు వెంటనే రంగంలోకి దిగి విద్యార్థులను సురక్షిత ప్రదేశాలకు తరలించాయి.ఆంధ్ర ప్రదేశ్ నుండి తెలంగాణ కు మళ్ళిన తుఫాన్ ఉగ్ర రూపం చూపించింది. వరంగల్ నగరంలోని రహదారులు, వంతెనలు నీట మునిగిపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, డీఆర్ఎఫ్ బృందాలు బోట్ల సహాయంతో సహాయక చర్యలు చేపడుతున్నాయి. బీరన్నకుంట పాఠశాల, ఎనుమాముల మార్కెట్, ఆరేపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం, కొత్తవాడలోని లక్ష్మీ గార్డెన్‌లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. కలెక్టర్లు, ఎమ్మెల్యేలు , ఎంపీ పర్యటించి ముంపు బాధితులను పరామర్శించారు. నగరంలోని కరీంనగర్, హైదరాబాద్ రహదారులు కూడా నీటమునిగిపోవడంతో వరంగల్ పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. ప్రస్తుతం వర్షం తగ్గడంతో సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి.గోపాల్ పూర్ ప్రాంతం లోని పలు కాలనీలు నీట మునిగాయి ఇంటిలోకి నీరు చేరి భారీ నష్టం జరిగి వస్తువుల్ని తడిసి ముద్ద అయ్యాయి ద్వారక సాయి కాలని నవయుగ కాలనీ విష్ణుప్రియ కాలనీ శివాజీ నగర్ మంత్రపురి కాలనీ రెడ్డి కాలనీ జాగృతి కాలనీ టీ న్ జి వో స్ కాలనీలు వాజ్‌పేయి కాలనీ నీట మునిగాయి ఇంటి ముందు వున్న కార్లు



నీట మునిగి తేలాయి పోలీస్ శాఖ అధికారులు స్పందించి సహాయక చర్యలు ముమ్మరం చేశారు అధిక వర్ష పాతం నమోదు అయింది నాలాలు చెరువులు ఆక్రమణకు గురి కావడం వల్ల నీళ్లు రోడ్ల మీద ప్రవహించాయి రెస్క్యూ టీం లు మర బోట్ల మీద తిరిగి అనేక మందిని కాపాడారు ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేయనున్నారు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ లేకపోవడం వల్ల వరద రోడ్ల మీదికి రావడం జరుగుతుంది పునరావాస కేంద్రాలకు అనేక మందిని తరలించి ప్రాణ నష్టం లేకుండా అధికారులు పోలీస్ శాఖ న్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది అహో రాత్రులు శ్రమిస్తున్నారు ప్రధాన రహదారులు చెరువుల్లా మారాయి వడ్డేపల్లి చెరువు నుండి వరద ఎక్కువగా వస్తుంది జే సి బి లు ట్రాక్టర్స్ తో బాధితులకు ఆహారం అందుస్తున్నారు భవిష్యత్తు లో ఎన్ని తుఫాన్స్ వచ్చినా వరంగల్ హన్మకొండ నగరాలకు వరద ముంపు లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి

**కామిడి సతీష్ రెడ్డి అరుణోదయ కాలని గోపాల్ పూర్ హన్మకొండ**

## పారిశుద్ధ్య పనులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- క్షేత్రస్థాయి పరిశీలన చేయాలి
- జిల్లా కలెక్టర్



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** వర్షాల కారణంగా కామారెడ్డి పట్టణంలో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని రాజంపేటలో జరుగుతున్న పారిశుద్ధ్య పనుల తీరును ఆయన పరిశీలించారు. మురుగు నీటి పారుదల, చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా నీటి నిల్వలు లేకుండా చూడాలని, చెత్తను సమయానికి తరలించడంతో పాటు, శానిటేషన్ వర్కర్లు పర్యవేక్షణలో ఉండేలా చూడాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పారిశుద్ధ్యం అత్యంత ప్రాధాన్యత కలిగినదని, అధికారులు, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.

**•ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరు పరిశీలన**

రాజంపేటలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వంద శాతం మార్కౌట్ పనులు పూర్తి చేయాలని, బేస్‌మెంట్, రూఫ్, స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పరిశీలిస్తూ లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ముచ్చటించారు. అనంతరం సరంపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్దిదారుడి ఇంటి నిర్మాణం భూమిపూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మదన్మోహన్, పి.డి. హౌసింగ్ జైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సి. హెచ్. రాజేందర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్, ఆర్.ఐలు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ రిజిస్ట్రార్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలనీ విసి కి ఫిర్యాదు



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి లో గల తెలంగాణ యూనివర్సిటీ లోనీ యూనివర్సిటీ పరిపాలన భవనంలో గురువారం రోజు నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ అఫ్ ఇండియా, ఎన్ఎస్యుఐ అధ్వర్యంలో యూనివర్సిటీ వైస్ ఛాన్స్లర్ యాదగిరి రావు, ని ఎన్ఎస్యుఐ విద్యార్థి సంఘం నాయకులు కలసి యూనివర్సిటీ రిజిస్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రార్ ఒక విద్యార్థి సంఘానికి సంబంధించిన ఇద్దరు విద్యార్థులకు హాస్టల్ ఫీజు తీసుకోకుండానే ఒక సంవత్సరం నుంచి వారిని హాస్టల్లో ఉంచుతూ ఉన్నందుకు రిజిస్ట్రార్ పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని వైస్ ఛాన్స్లర్ ని కోరారు. తాను సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే విద్యార్థులను పారదర్శకంగా నడిపించాల్సిన యూనివర్సిటీ రిజిస్ట్రార్ తన దిశగా మలుచుకోవాలని కొంతమంది విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తూ విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నందుకు ఆయనను రిజిస్ట్రార్ పదవి నుంచి తక్షణమే తొలగించాలనీ ఎన్ఎస్యుఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు చౌదరిపల్లి మహేష్ కుమార్, ఉపాధ్యక్షులు గూడూరి అరుణ్ తేజ, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, కార్యదర్శి నవీన్, సహాయ కార్యదర్శి శివకుమార్, కార్ల లక్ష్మణ్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలి

**రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు**



**చట్టం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా:**
భక్తి భావంతోనే ఆధ్యాత్మికత సాధ్యమని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు అన్నారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ప్రతి ఏడాది ఆసిఫాబాద్ నుండి ఆదిలాబాద్ మీదుగా పాదయాత్ర గా భక్తులు పండర్ పూర్ కు వెళ్లే క్రమంలో గురువారం గుడిహత్నూర్ మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా పండర్ పూర్ యాత్ర భక్తులకు రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ద్వారా అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దైవచింతనతోనే ముక్తి లభించి మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందన్నారు. తద్వారా చెడు అలవాట్లు దూరం అవుతాయని ఆయన పేర్కొన్నారు. దైవచింతన, ఆధ్యాత్మిక భావాలతో సమాజ శాంతి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు నిత్యం దైవ నామస్మరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదినే రాహుల్, మెంగం నరేష్, తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ఆడే గజేందర్



**చట్టం నేరడిగొండ :** నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన షేక్ శంశోదిన్ కుమార్తె వివాహ వేడుక పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు వసంత్ రావు, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్, బారే నగేందర్, మౌలానా, యండి సద్దాం, గజ్జెల అశోక్ తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. స్థానికంగా రాజకీయ, సామాజిక వర్గాలకు చెందిన పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు. వివాహ వేడుక ఆనందోల్లాసాల మధ్య సంప్రదాయబద్ధంగా జరిగింది.

## మొంథా తుఫాను ప్రభావం

- శంకరపట్నంలో రైతులకు తీరని నష్టం, ప్రభుత్వమే ఆదుకోవాలని విన్నపం



**చట్టం శంకరపట్నం :** మొంథా తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు శంకరపట్నం మండలంలో వరి పంటలు నేలవాలి, ధాన్యం రాశులు నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కోల్పోయిన రైతులు బోరున విలపిస్తున్నారు. కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం పరిధిలోని శంకరపట్నం మండలంలోని 27 గ్రామాల్లో మొంథా తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంది. మంగళవారం రాత్రి నుండి బుధవారం, గురువారం తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షాలకు మండలంలోని అన్ని గ్రామాల్లో వరి పంటలు పూర్తిగా నేలవాలాయి. కోత కోసి ఆరుబయట పోసిన ధాన్యం రాశుల కుప్పలు నీట మునిగిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మొలంగూర్ గ్రామంలో తుమ్మ వెంకటపతి అనే రైతుకు చెందిన 8 ఎకరాల వరి పొలం వర్షానికి పూర్తిగా నేలవాలింది.గద్దపాక గ్రామంలో గోపు విజయ్ కుమార్ రెడ్డి అనే రైతుకు చెందిన 8 ట్రిప్పుల వడ్లు గ్రామ శివారులోని వాగులో కొట్టుకుపోయినట్లు విలపిస్తూ తెలిపారు.ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వమే ఆదుకోవాలని, తక్షణమే నష్టపరిహారం అందించాలని మండలంలోని రైతులు, ప్రజలు ముక్త కంఠంతో కోరుచున్నారు.

**అధికారుల పరిశీలన**

నష్టం అంచనా వేసేందుకు మండల తాసిల్దార్ కే. సురేఖ, వ్యవసాయ శాఖ అధికారి వెంకట్, ఏఈఓలు గ్రామాల్లో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. పంట నష్టం వివరాలను సేకరించి, ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.

## సేవా భావంతో రక్తదానం – హిందూ ఐక్యతకు పిలుపు




**చట్టం / ఎల్లారెడ్డి :** అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం కోసం ప్రాణత్యాగం చేసిన కోఠారి బ్రదర్స్‌తో పాటు ఎందరో హైందవ సోదరుల త్యాగాలను స్మరించుకుంటూ, విశ్వ హిందూ పరిషత్ - బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో "హుత్మాత దివస్" సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారనీ బజరంగ్ దళ్ ఎల్లారెడ్డి శాఖ తెలిపారు. ఈ శిబిరం శుక్రవారం ఉదయం 9:30 గంటలకు ఎల్లారెడ్డి పట్టణంలోని స్నేహ మల్టీ స్పెషాలిటీ చిల్డ్రన్ హాస్పిటల్ లో నిర్వహించనున్నారు. హిందూ ఐక్యతకు, సేవా భావానికి నిదర్శనంగా ప్రతి సంవత్సరం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని, ఈసారి కూడా ప్రతి హిందూ బంధువు, ప్రతి బజరంగ్ దళ్ కార్యకర్త రక్తదానంలో పాల్గొని మానవ సేవలో భాగస్వాములు కావాలని బజరంగ్ దళ్ ఎల్లారెడ్డి శాఖ నాయకులు తెలిపారు. "రక్తదానం చేయండి - ప్రాణాన్ని కాపాడండి!" అనే నినాదంతో బజరంగ్ దళ్ ఈ కార్యక్రమాన్ని విశాలంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తి కి 03 రోజుల జైలు శిక్ష



**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన నలుగురిని, సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా 3 గురికి 6,000/ రూపాయల జరిమానా విధించారు. జి.రాయమల్లు అనే వ్యక్తి రెండవసారి పట్టుబడగా 03 రోజుల జైలు శిక్ష విధించారు. కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనలో ఎంపీడీవో తహెరా బేగం చొరవ



**చట్టం/ ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండలంలోని అన్నసాగర్ గ్రామంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో తహెరా బేగం మరియు ఎంపీఓ ప్రకాష్ గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి, ఇల్లు ఇంకా నిర్మాణం ప్రారంభించని వారు తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లభించే ప్రయోజనాలను వివరించిన ఎంపీడీవో తహెరా బేగం ప్రతి లబ్ధిదారు కుటుంబం ఈ పథకాన్ని ఉపయోగించుకుని సొంత గృహ స్వప్నాన్ని నెరవేర్చుకోవాలని అన్నారు. ఇంకా ఎవరైనా ఇళ్ల నిర్మాణం ప్రారంభించని వారు ముందుకు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, అన్నసాగర్ గ్రామ సీనియర్ నాయకులు రామా గౌడ్, గురు ప్రతాప్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు అధికారుల చొరవను ప్రశంసించారు.

## యువకుడు ఆత్మహత్య

- అత్తమామల వేధింపులు అని ఆరోపణ



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** అత్త, మామల వేధింపులు భరించలేక ఇల్లరికం అల్లుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి మండలం ఉగ్రవాయి మైసమ్మ ఆలయం షెడ్డులో గురువారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. పాల్వంచ మండలం వాడి గ్రామానికి చెందిన అన్వేష్ రెడ్డి (30) ఐదేళ్ల క్రితం మాచారెడ్డి మండలం ఘన పూర్ గ్రామానికి ఇల్లరికం వెళ్ళాడు. గురువారం ఉదయం ఉగ్రవాయి కట్ట మైసమ్మ ఆలయం వద్ద గల షెడ్డులో అన్వేష్ రెడ్డి తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అన్వేష్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్న స్థలంలో సూసైడ్ నోట్ లభించింది. అందులో అత్త మామలు వేధిస్తున్నారని, అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నట్టు పేర్కొన్నాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# మున్నూరు కాపు సంఘం మీటింగ్ కు కాంగ్రెస్ పార్టీ ప్రోటోకాల్‌కు సంబంధం లేదు

- మున్నూరు కాపు సంఘం నందు అధికారికంగా ఏ కార్యక్రమం నిర్వహించలేదు
- మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు హాజీ బాల్రాజ్



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రం లో నిర్వహించిన పత్రికా సమావేశంలో మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు హాజీ బాల్రాజ్ మాట్లాడుతూ గురువారం రోజున పలు దినపత్రికలలో మున్నూరు కాపు సంఘం సమావేశంలో ప్రోటోకాల్ రగడ అంటూ వచ్చిన వార్తలపై స్పందించారు. మంగళవారం రోజున మున్నూరు కాపు సంఘం నందు జరిగిన సమావేశం పూర్తిస్థాయిలో మున్నూరు కాపు కులస్తుల అంతర్గత సమావేశమే తప్పితే ఎలాంటి రాజకీయ సమావేశం కాదని అందుకు ఏ పార్టీకి సంబంధించిన నాయకులు అతిథులు కాదని అందరూ సమానమేనని ఆయన అన్నారు. జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ శెట్కార్ ను మున్నూరు కాపు కుల సంఘ పెద్ద కాపులు అందరు కలిసి కమ్యూనిటీ అభివృద్ధి కొరకై కలవడం జరిగిందని వారి అభ్యర్థనను మన్నించిన ఎంపీ గౌరవప్రదంగా కార్యక్రమానికి హాజరవ్వడం జరిగింది తప్పితే ఇలాంటి రాజకీయ కార్యక్రమం నిర్వహించలేదని, వారు స్పష్టం చేశారు. గతంలో అధికారంలో ఉన్న నాయకులు అందరితో సత్సంబంధాలను కొనసాగిస్తూ వారి ద్వారా అభివృద్ధిని కోరుకున్నామే తప్పితే ఎలాంటి రాజకీయ కోణాలు లేవని ఇందులో ప్రోటోకాల్ ఎక్కడ ఉల్లంఘించలేదని అసలు ఇది రాజకీయ కార్యక్రమమే కానప్పుడు ప్రోటోకాల్ ఉల్లంఘన ఎలా అవుతుందని వారు ప్రశ్నించారు. మున్నూరు కాపు సంఘం సమావేశం లో మొదటి వరుసలో కూర్చుండి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వాళ్లే ప్రెస్ మీట్ పెట్టి ప్రోటోకాల్ ఉల్లంఘించారంటూ విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని స్వయంగా వారి ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. మున్నూరు కాపు సంఘం సమావేశాన్ని రాజకీయం చేయడం పట్ల మున్నూరు కాపు కులస్తులు, పెద్ద కాపులు, సంఘ సభ్యులు ఇట్టి విషయమై చింతిస్తున్నామని వారు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుల్గెన్ విట్టల్ , అవర్ సాయిలు, పెర్కెట్టి పండరి, తములూరు గంగాధర్, పోకల సాయిలు,నారం నాగు, గడ్డం మారుతి, దర్పల్ అశోక్, ధర్పల్ విట్టల్, చింతల శ్రీనివాస్, అవార్, సురేష్, పోతుల అనిల్,మున్నూరు కాపు కులస్తులు, పెద్ద కాపులు, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ తాగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా హవేలీఘన్పూర్ మండలం జక్కన్నపేట్ గ్రామంలోని మిషన్ భగీరథ పంప్ హౌస్‌ను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ పంప్ స్టేషన్లో పనిచేయని మోటార్లను పరిశీలించి, వెంటనే మరమ్మత్తులు చేపట్టి సాధ్యమైనంత త్వరగా నీటి సరఫరా పునరుద్ధరించాలన్నారు. ప్రస్తుతం పెద్దిరెడ్డి పేట నుండి జక్కన్నపేట్ ఇంటర్మీడియట్ పంప్ హౌస్‌కు నీటి సరఫరా జరుగుతుందని, అక్కడి నుండి 35 గ్రామాలకు తాగునీరు పంపిణీ అవుతుందని అధికారులు తెలిపారు. అయితే 75 హెచ్‌పీ మోటార్లు రెండు కాలిపోవడంతో గత వారం రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయిందని వివరించారు. జిల్లా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలికంగా గ్రామాల్లోని లోకల్ సోర్సెస్ ద్వారా మంచినీరు సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే యుద్ధ ప్రాతిపదికన మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసి నీటి సరఫరా పునరుద్ధరించాలన్నారు. మోటార్ల మరమ్మత్తులకు సమయం పట్టే పరిస్థితిలో తాత్కాలిక మోటార్లు ఏర్పాటు చేసి రేపటికి నీటి సరఫరా ప్రారంభించాలన్నారు. భవిష్యత్తులో జిల్లాలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా ప్రతి పంప్ హౌస్‌లో స్టాండ్‌బై మోటార్లు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు నికిత, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం /పరకాల ;** నడికుడా మండలం ముస్తాలపల్లి గ్రామం దర్గా వద్ద మరియు దామెర మండలం పసరగొండ క్రాస్ వద్ద మరియు ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి మరియు పత్తి పంటలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని,సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంట నష్టంను అంచనా వేయాలని ఆదేశించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆరుగాలం కష్టించి రైతు సాగు చేసి, పండించిన పంట చేతికి వచ్చే దశలో రైతులు నష్టపోయి మొంథా తుఫాన్ ప్రభావంతో బాధపడుతున్నారని, నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల



**చట్టం /పరకాల ;** పరకాల పట్టణానికి చెందిన పరకాల మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి వారి చెల్లి ఇంటి అరుణాదేవి తిరుపతిరెడ్డి. ల కుమారుడు చిరంజీవి. సుమంత్ రెడ్డి సాయిని రెడ్డి. ల వివాహానికి తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు పరకాల మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి సుమన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో బి.సి. బాలికల వసతి గృహంపై పోచారం ఆకస్మిక తనిఖీ



**చట్టం న్యూస్ బాన్సువాడ :** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని బి.సి. బాలికల వసతి గృహాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు మరియు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణ నాయకులతో కలిసి వసతి గృహంలోని వసతులు మరియు నిర్వహణ పరిస్థితులను ఆయన పరిశీలించారు.విద్యార్థినుల నుండి ఆహార నాణ్యత, వసతి సౌకర్యాలు, పఠన వాతావరణం, ఆరోగ్య పరిస్థితులు వంటి అంశాలపై పోచారం గారు ప్రత్యక్షంగా వివరాలు తెలుసుకున్నారు. హాస్టల్ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు రోజువారీ మెను ప్రకారం పోషకాహారంతో కూడిన భోజనం అందించాలనీ, శుభ్రతలో ఏ విధమైన నిర్లక్ష్యం ఉండకూడదని ఆదేశించారు. విద్యార్థినులను ఉద్దేశించి పోచారం క్రమశిక్షణగా చదివి మంచి స్థానాలు సాధించండి. ప్రభుత్వం మీ అభ్యాసం కోసం అవసరమైన ప్రతి సౌకర్యం కల్పించడానికి కట్టుబడి ఉంది," అని ప్రోత్సహించారు. ఇటీవలే ఎస్టీ బాలికల వసతి గృహ విద్యార్థినుల కోసం ప్రత్యేక బస్సు సదుపాయం ఏర్పాటు చేయించిన విషయం తెలిసిందే. ఆ బస్సు సకాలంలో వస్తుందో లేదో స్వయంగా పరిశీలించడానికి పోచారం జూనియర్ కళాశాల వద్ద విద్యార్థినులతో కలిసి బస్సు వచ్చేంతవరకు వేచి ఉన్నారు. బస్సులో విద్యార్థినులు ఎక్కి సురక్షితంగా వసతి గృహానికి చేరుకునే వరకు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

# కొత్త ఎంపీడీవోకు బీజేపీ నేతల ఆత్మీయ స్వాగతం



**చట్టం న్యూస్ బీర్కూర్ :** బీర్కూర్ మండలానికి కొత్తగా ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనిధి ని బీజేపీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగేల్ల సాయికిరణ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేశ్వర్, ఉపాధ్యక్షులు చేపూరి హనుమాన్లు, నూకల రాము, వడ్ల బస్వరాజ్ పాల్గొన్నారు. యువ మోర్చా అధ్యక్షుడు కొట్టే వినీష్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సాయిలు, సీనియర్ నాయకులు బీరుగొండ, పండరి, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద ప్రభావ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్

- తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించిన కలెక్టర్



**చట్టం /హనుమకొండ:**
భారీ వర్షం కారణంగా వరద ఉధృతి పెరగడంతో నగరంలోని పలు కాలనీలు జలమయం కాగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలను గురించి విధుల్లో ఉన్న అధికారులతో ఆయా కాలనీల పరిస్థితులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద తీవ్రత అధికంగా ఉన్న కాలనీల్లో తాజా స్థితిగతులను అడిగి తెలుసుకుని రెవెన్యూ, పోలీస్, ఎస్డిఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ డిఆర్ఎఫ్ బృందాలు అందిస్తున్న సహాయక చర్యలను పరిశీలించారు. గోపాలపూర్ ఊర చెరువు తో పాటు ప్రగతి నగర్, వివేక్ నగర్, అమరావతి నగర్, 100 ఫీట్ల రోడ్డు, సమ్మయ్య నగర్ ప్రాంతాలను కలెక్టర్ సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ఆయా ప్రాంతాలలోని కాలనీలు వరద నీటిలో చిక్కుకోగా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించి తక్షణ సహాయక చర్యలకు ఆదేశించారు. అక్కడనుండి హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్ ప్రాంతంలో నివసిస్తున్న ఒక కుటుంబం వరదలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమాచారం రావడంతో కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఆ ప్రదేశానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని సహాయక చర్యల్లో పాల్గొంటున్న డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయంతో బోటులో బయటకు తీసుకువచ్చి పునరావాస కేంద్రానికి ఆ కుటుంబాన్ని తరలించారు. సీఎస్ఆర్ గార్డెన్ సమీపంలో వరద ముంపు తీవ్రంగా ఉండడంతో అక్కడ ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలకు చెందిన 470 మంది విద్యార్థినులను సురక్షితంగా బయటకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించగా డిఆర్ఎఫ్ సిబ్బంది లైఫ్ బోట్ల ద్వారా హాస్టల్ నుండి బయటకు తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా హసన్పర్తి లోని డిగ్రీ కళాశాలకు, సుబ్బయ్య పల్లి లోని కళాశాలకు, మడికొండలోని బాలికల కళాశాలకు తరలించారు. విద్యార్థినులను అధికారులు, సహాయక బృందాలు సురక్షితంగా తరలిస్తుండగా కలెక్టర్ అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారు. హనుమకొండలోని అలంకార్ జంక్షన్ తో పాటు కాపు వాడలో వరద ముంపు గురైన కాలనీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వరద ముంపు గురైన కాలనీలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. వరద నీటి వల్ల ముంపునకు గురైన ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు వరద ప్రభావ పరిస్థితులపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావు సింగ్, సూపరింటెండెంట్ జగత్ సింగ్, కిరణ్ కుమార్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్యాం కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డులో అన్ ఫిట్ ఐన మైనింగ్ స్టాప్, ట్రేడ్స్ మెన్స్‌కు సర్ఫేస్‌లో జాబ్



**చట్టం రామగుండం :** ఏఐటియుసి కృషి వల్ల అండర్ గ్రౌండ్ అన్ ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ కు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేసిన యాజమాన్యం. మార్చి 2018 నుండి జూలై 2025 వరకు జరిగిన కార్పొరేట్ మెడికల్ బోర్డు లో అన్ ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ కు సర్ఫేస్ లో జనరల్ మజ్దూర్/ జనరల్ అసిస్టెంట్ లకు సూటబుల్ జాబ్ కోసం మెడికల్ ఎగ్జామ్ నిర్వహిస్తారు. నవంబర్ 30లోపు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం. ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ వెల్లడి. సింగరేణి లో అనారోగ్యంతో మెడికల్ అన్ ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్ లకు ఏఐటియుసి కృషి వల్ల సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు సింగరేణి యాజమాన్యం గురువారం ఆదేశాలు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. సింగరేణి లో గతంలో గుర్తింపు సంఘం గా ఉన్న ఏఐటియుసి హయాం లో అనారోగ్యం తో మెడికల్ అన్ ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ కు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇచ్చే వారని, కాని 2018 మార్చి నుంచి దానిని నిలిపి వేసి సర్ఫేస్ లో జనరల్ మజ్దూర్, క్యాటగిరి వన్ లో పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని, దీని వల్ల సింగరేణి లో చాలా మంది మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ చాలా మానసికంగా, ఆర్థికంగా నష్టపోయారని, దీనికి కారణం అప్పటి గుర్తింపు సంఘం టిబిజికెఎస్ యాజమాన్యం అవలంబించిన కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకోవడం లో వైఫల్యం చెందినందునే మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ కు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నో సార్లు వీరి గురించి ఏఐటియుసి అనేక విధాలుగా ఆందోళన కార్యక్రమాలు, పోరాటాలు, మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ చేసిన ఆందోళనల కు ఏఐటియుసి అండగా నిలిచినప్పటికిని టిబిజికేఎస్ సంఘం యాజమాన్యం పై ఒత్తిడి చేయడంలో వైఫల్యం చెందిందని ఆయన పేర్కొన్నారు. సింగరేణిలో 2023 లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో మైనింగ్ స్టాఫ్ కు, ట్రేడ్స్ మెన్ లకు అండర్ గ్రౌండ్ లో అన్ ఫిట్ ఐన వారికి సూటబుల్ జాబ్ ఇప్పిస్తామని ఏఐటియుసి ఇచ్చిన హామీ మేరకు యాజమాన్యం పై ఒత్తిడి చేసి నవంబర్ 28,2024 న జరిగిన డైరెక్టర్ ఫా స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశం,మార్చి 7, 2025 న సి అండ్ ఎండి స్థాయి సమావేశం లో పట్టుబట్టి గత ఒప్పందం ను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. యాజమాన్యం దీనిపై అంగీకరించి ఒక కమిటీ వేసి పరిష్కారం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం గా అనగా మార్చి 2018 నుండి జూలై 2025 వరకు జరిగిన కార్పొరేట్ మెడికల్ బోర్డు లో అండర్ గ్రౌండ్ లో అన్ ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ కు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు యాజమాన్యం గురువారం ఆదేశాలు జారీచేసిందని ఆయన పేర్కొన్నారు, ఇది ఏఐటియుసి సాధించిన ఘనత అని ఆయన పేర్కొన్నారు. ఏఐటియుసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వరుసగా ఒకటొకటిగా అమలు చేసేందుకు కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికులను తప్పు దోవ పట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా మిగతా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# డీజిల్ దొంగల గ్యాంగ్‌ను పట్టుకున్న శంకరంపేట్ పోలీసులు



**చట్టం మెదక్ ప్రతినిధి :** డీజిల్ దొంగతనం చేస్తున్న ముగ్గురు యువకులను శంకరంపేట్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే అక్టోబర్ 29, 2025న మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో శంకరంపేట్ ఎస్సై సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, చీలపల్లి బ్రిడ్జి వద్ద TS08FF 3047 నంబర్ గల బలెనో కారును ఆపి తనిఖీ చేశారు. ఆ సమయంలో కారులో ఆరుగురికి సరిపడే స్థలంలో 30 లీటర్ల సామర్థ్యం గల ఆరు ఖాళీ డబ్బాలు ఉన్నట్లు గుర్తించారు. కారులో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. వారు సబవత్ రాహుల్ (వనపర్తి జిల్లా), కురుమ గణేష్ (కామారెడ్డి జిల్లా, లింగంపేట్ మండలం), తోకల నాగరాజు (మహబూబ్నగర్ జిల్లా, అడ్డకల్ మండలం) అని తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు. కారులో ఉన్న డబ్బాల గురించి అడగగా, వారు తార్కికం లేని సమాధానాలు ఇవ్వడంతో వారిని కారుతో సహా పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేపట్టారు. విచారణలో వారు వెల్లడించిన వివరాల ప్రకారం — ముగ్గురూ హైదరాబాద్‌లోని కూకట్పల్లి ప్రాంతంలో నివసిస్తూ ఆటో డ్రైవింగ్ మరియు కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని, ఆ ఆదాయం జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించేందుకు దొంగతనానికి పాల్పడాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. వారికి తెలిసిన బోరబండకు చెందిన అన్వర్ అనే వ్యక్తి సహాయంతో రోడ్డుపక్కన పార్క్ చేసిన లారీలలో డీజిల్ దొంగిలించి బోరబండలోని అన్వర్‌కి అమ్మడం ప్రారంభించినట్లు విచారణలో వెల్లడైంది. అక్టోబర్ 22న నంబర్ TS08FF 3047 గల అదే బలెనో కారును అద్దెకు తీసుకొని ఔటర్ రింగ్‌రోడ్ పరిసర ప్రాంతాల్లోని జోగిపేట వద్ద లారీల నుండి డీజిల్ దొంగిలించి అన్వర్‌కు విక్రయించినట్లు తెలిపారు. తర్వాత అక్టోబర్ 25న రాత్రి అదే కారుతో శంకరంపేట్ వచ్చి, చర్చి కాంపౌండ్‌లో ఉన్న జుగాల్పూర్ నివాసి నారా గౌడ్‌కి చెందిన టిప్పర్ల నుండి ఆరు డబ్బాలలో 150 లీటర్ల డీజిల్ దొంగిలించారు. అంతేకాకుండా గోదాం తాళం పగలగొట్టి లోపల ఉన్న పాత బ్యాటరీ, లారీ జాక్‌ను కూడా దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. వీరు దొంగిలించిన డీజిల్‌ను బోరబండలోని అన్వర్‌కు అమ్మారని, బ్యాటరీ మరియు జాక్ తమ వద్ద ఉన్నాయని విచారణలో తెలిపారు. పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, మ్యాజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. డీజిల్ దొంగతన గ్యాంగ్‌కి కీలకంగా ఉన్న అన్వర్ మాత్రం పరారీలో ఉన్నాడు. పోలీసులు అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు

# శివారు కాలని అభివృద్ధి చేయాలని వినతి పత్రం అందజేత



**చట్టం, బైంసా :** నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో గురువారం జనసేన పార్టీ నాయకులు పట్టణ మున్సిపల్ కమిషనర్ కు ప్రత్యేక వినతి పత్రాన్ని సమర్పించారు. బైంసా పట్టణం లోని శివారు కాలనీ 4, 6వ, వార్డ్ లకు సంభందించి అభివృద్ధి పనులపై బడ్జెట్ కేటాయించాలని కాలని వాసులు జనసేన, బిజెపి పార్టీ లు డిమాండ్ చేశారు. బైంసా మున్సిపాలిటీకి ఈ మధ్య కాలంలో 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయలని బడ్జెట్ ను ప్రభుత్వం ఇచ్చింది. దాంట్లో భాగంగా ఈ బైంసా పట్టణం లోని దాదాపు అన్ని వార్డుల్లో బడ్జెట్ కేటాయించారు.కానీ మా కాలనికి సంభందించి ఒక్క రూపాయి కూడ బడ్జెట్ కేటాయించక పోవడం చాలా దారుణం. కాలని ఏర్పడి దాదాపు 25 సంవత్సరాలు కావస్తుంది ఇప్పటి వరకు సరైన రొడ్డు,డ్రైనేజి, విద్యుత్, తదితర సమస్య లు ఏక్కడివి అక్కడే వున్నాయి. ఇలాంటి సందర్భంలో కమీషనర్ కనీసం మా కాలని శివారు ప్రాంతాన్ని పరిశీలన చేయకుండ ఇలా ఏక పక్ష నిర్ణయం తీసుకోవడం ఎంత వరకు సమంజసం అని కాలని వాసులు అడుగుతున్నారు. వెంటనే మా కాలనికి బడ్జెట్ కేటాయించి, అభివృద్ధి చేయాలని కోరుతున్నాం. లేని యెడల ప్రజలు, కాలనీ వాసులు మున్సిపాలిటీ ముట్టడి చేయడానికి సిద్దంగా వున్నారని దానికి భాద్యత ప్రభుత్వమే వహించాల్సి వస్తుంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు, బిజెపి యువ మోర్చా కన్వీనర్, ముల్లవార్ అనిల్, పవన్, యోగేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పంట ధాన్యాల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైంది

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల ప్రతినిధి :** జిల్లాలో పంట ధాన్యాల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 317 వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించామని అన్నారు. నేటి వరకు జిల్లాలో 10 సోయాబీన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభించడంతోపాటు, ఈరోజు వరకు మొత్తం 29 వేల 100 క్వింటాళ్ల మొక్కజొన్న పంటను రైతుల నుంచి కొనుగోలు చేశామని పేర్కొన్నారు. వివిధ ఏజెన్సీల ద్వారా అన్ని పంటల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు, రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. రైతులు తమ పంటను ప్రభుత్వం నిర్దేశించిన తేమశాతం వచ్చాక అమ్మాలని చెప్పారు. దీని ద్వారా ప్రభుత్వ అందించే పూర్తి మద్దతు ధర అందుతుందని తెలిపారు. రైతులు తమ పంటను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుని నష్టపోవద్దని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

# పరకాల పట్టణ ప్రజలకు అండగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

- పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్



**చట్టం /పరకాల ;** మొంథా తుఫాను ప్రభావం వలన తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మన పరకాల పట్టణంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి సెల్ ఉప అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను, చందుపట్ల రాఘవరెడ్డి, పసుల రమేష్, దార్న వేణుగోపాల్,మెరుగు శ్రీశైలం, బండి సదానందం, పోరండ్ల వేణు, ఒంటేరు శ్రవణ్, గడ్డం శివ, మంద నాగరాజు, బొమ్మకంటి రుద్రమచంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# చల్లా పరామర్శ



**చట్టం / పరకాల ;** పరకాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఏకు కార్తీక్ తండ్రి ఏకు శంకర్ ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# అకాల వర్షాలకు రైతుల వరస నష్టం

- రైతులకు అండగా ఉంటాం : దుద్దాల అంజిరెడ్డి



**చట్టం న్యూస్ బాన్సువాడ :** తాజాగా కురిసిన అకాల వర్షాలతో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని, వారి పంట నష్టాలను ప్రభుత్వం వెంటనే అంచనా వేసి సహాయం చేయాల్సిన అవసరం ఉందని ఉమ్మడి నిజామాబాదు జిల్లా మాజీ రైతు సమన్వయ జిల్లా అధ్యక్షుడు దుద్దాల అంజిరెడ్డి అన్నారు. బాన్సువాడ పరిసరాల్లో వర్ష నష్టాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, బీర్కూర్ మండల అధ్యక్షుడు చిదరి డా. బాలకృష్ణ, మరాజ్ సాయిలు, గాండ్ల సంతోష్, బరంగ్ ఏడిగి గ్రామ అధ్యక్షుడు కుమ్మరి బాలయ్య, ఉపాధ్యక్షుడు అన్నం అనిల్, కార్యదర్శి అన్నం గంగాధర్, ఉప కార్యదర్శి పట్వారి గంగాధర్ (టెంటు), కోశాధికారి జంగం సురేష్, మాజీ ఎంపీటీసీ లాలయ్య తదితరులు పాల్గొన్నారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ"



**చట్టం మెదక్ ప్రతినిధి :** జాతీయ ఐక్యత దినోత్సవం (అక్టోబర్ 31) సందర్భంగా, సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో యువత, ప్రజలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పిలుపునిచ్చారు. సమయం: 31.10.2025, ఉదయం 07:00 గంటలకు మార్గం: బోధన్ చౌరస్తా నుండి రాందాస్ చౌరస్తా వరకు అందరూ పాల్గొనాలి.

# రైతులకు అవగాహన చేసిన పోలీసులు



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని కందరపల్లి మరియు పత్తలాపూర్ 161 రోడ్డుపైన వడ్ల కుప్పలు వేయడంతో నల్ల పట్టలు వేసి కప్పి పెట్టడంతో రాత్రిపూట వచ్చే బైకులకు ఏమి కనిపించకపోవడం వలన యాక్సిడెంట్లు అవుతున్నా యి కావున వడ్ల కుప్పలు సర్వీస్ రోడ్డుపై ఆరబెట్టుకోవాలని కుప్పలు వేసిన తర్వాత నల్ల తాడిపత్రిలు వేయొద్దని ఎస్సై మోహన్ రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఏసీబీకి పట్టుబడ్డ ట్రాన్స్కో డిఈ



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా ట్రాన్స్కో కార్యాలయంలో సంగారెడ్డి ఏసీబీ అధికారులు రైడ్ చేయగా DE మహమ్మద్ షరీఫ్ ఖాన్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. పాపన్నపేట మండలం సీతానగరం గ్రామానికి చెందిన వ్యక్తి కొత్త పౌల్ట్రీ ఫారం ఏర్పాటు చేసుకొనుగా అందుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చుటకు డి ఈ ₹ 40 వేల రూపాయలు డిమాండ్ చేయగా 30వేల ఇచ్చుటకు ఒప్పందం కుదిరినది. ముందుగా తొమ్మిది వేలు చెల్లించినారు.ఈరోజు 21 వేల రూపాయలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

CHATTAM NEWS

నిజామాబాద్
శుక్రవారం
31.10.2025



# ఏఐటియుసి 106 వ ఆవిర్భవ వేడుకలను జయప్రదం చేయండి

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు**



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం కార్మికుల హక్కుల కోసం సంక్షేమ పథకాలు అమలుకై నిరంతరం పోరాడే సంస్థ ఏఐటీయూసీ 106వ ఆవిర్భవ వేడుకలను కార్మికుల అడ్డాలలో ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు కార్మిక శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం రోజున సి ప్రభాకర్ భవన్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిందని అప్పటి నుండి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్ర కొరకు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన చరిత్ర ఈ సంస్థకు ఉందన్నారు ఏఐటియుసి మొదటి అధ్యక్షుడు లాలా లజపతిరాయ్ నెహ్రూ సుభాష్ చంద్రబోస్ డాంగే ఇంద్రజిత్ గుప్తా ఏపీ వర్ధన్ గురుదాస్ దాస్ గుప్తా లాంటి ఎందరో గొప్ప నేతలు నాయకత్వం వహించారన్నారు కార్మికుల సంక్షేమం కోసం హక్కుల కోసం ఎనిమిది గంటల పని దినం కోసం కనీస వేతనాలు పని భద్రత కోసం దేశ కార్యక వర్గాన్ని ఐక్యం చేసి పోరాడి చట్టాలు సాధించిన పెట్టిన ఏకైక సంఘం ఏఐటియుసి అని వివరించారు ప్రధానంగా బ్రిటిష్ ప్రభుత్వం మెడలు వంచి రేడియం చట్టాలను *ప్రమాద నష్టపరిహారం చట్టం 1923 కార్మిక సంఘాల ఏర్పాటు చట్టం వేతనాల చెల్లింపు చట్టం 1936 పారిశ్రామిక వివాదాల చట్టం 1947 కనీస వేతనాల చట్టం 1948 ఈఎస్ఐ చట్టం కార్మిక రాజ్య బీమా ప్రావిడెంట్ ఫండ్ పిఎఫ్ చట్టం 1952 ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రసూతి ప్రయోజనాల చట్టం 1961 బోనస్ చెల్లింపు చట్టం 1972 గ్రాడ్యుటి చెల్లింపు చట్టం 1988 బాల కార్మికుల నిషేధ చట్టం 1986 దుకాణాల సంస్థల చట్టం ఉద్యోగుల పదవీ విరమణ పెన్షన్ పథకం 1995 భవన నిర్మాణ మరియు ఇతర కార్మిక సంక్షేమ చట్టం 1996 ఉపాధి హామీ పథకం చట్టం 2005 వీటితో పాటు 27 చట్టాలను కూడా వాహన నిలబడి పోరాడి ఉద్యమాలు చేయడం ద్వారా సాధించుకోగలిగామని తెలిపారు * ప్రభుత్వ రంగలోని విమానా రైల్వే బ్యాంకు భీమా విద్యుత్ సింగరేణి ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో పాటు అసంఘటిత రంగంలో బీడీ హమాలీ అంగన్వాడి ఆశ మున్సిపల్ గ్రామపంచాయతీ భవన నిర్మాణ రంగ కార్మిక సంఘాలలో బలోపేతమైందని అన్నారు కార్మిక ఉద్యోగ సమస్యల పరిష్కారం కొరకు పల్లె నుండి ఢిల్లీ వరకు అనేక దేశవ్యాప్త సమ్మెలు చేపట్టామని తెలిపారు కేంద్రంలోని ప్రభుత్వం ఈ చట్టాలను నిలిపివేసి పెట్టుబడుదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని దీనిని వెంటనే రద్దు చేయాలని ఉద్యమాలు కొనసాగుతున్నాయి అన్నారు ఈ కోవలో దేశవ్యాప్తంగా జరిగే ఏఐటీయూసీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన జిల్లాలో అన్ని కార్మిక వాడలలో అరుణ పతాకాలు ఎగరవేసి ఘనంగా వేడుక జరపాలన్నారు. ప్రజలకు ఈ చరిత్ర తెలియజేసే విధంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం వివిధ బీడీ కార్మిక సంఘాల నేతలు కొక్కుల శాంత అన్నం రాధా రామిల్ల రాంబాబు వెన్న మహేష్ మునుగోరి హనుమంతు ఇరుగురాల భూమేశ్వర్ మహమ్మద్ ఉస్మాన్ చిన్నవేణి దశరథం సాయి ఈశ్వరి సంగం పద్మ మధురమ్మ కూన సరస్వతి శారద తదితరులు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్లు కాకుండా గుంతలు పూడ్చిన బిచ్కుంద పోలీసులు



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో వర్షానికి పెద్ద పెద్ద గుంతలు పడడంతో బైకులు గుంతల పడడంతో బైకులకు రాకపోకలు ఇబ్బంది పడుతున్న వలన ఈ విషయము తెలుసుకున్న ఎస్ఐ మోహన్ రెడ్డి గురువారం నాడు బస్టాండ్ ఏరియాలో గుంతలు పడ్డ రోడ్డును యాక్సిడెంట్లు కాకుండా గుంతలు డస్ట్ ద్వారా పూడ్చడం జరిగింది గుంతలు పూడ్చడం వలన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# ఆంగ్లం మాతృభాష లాగా అనర్గళంగా మాట్లాడవచ్చు

**ఆర్జీయూకేటీలో ఆంగ్లభాషలో రెండు రోజులు శిక్షణ**



**చట్టం, బాసర :** రాష్ట్రంలో ప్రసిద్ధ రాజీవ్ గాంధీ శాసన సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం ఆర్జీయుకేటి బాసరలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండు రోజుల ఆంగ్లభాషా శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల అధికారులు గురువారం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఆర్జీయుకేటికి ఎంపికైన ప్రథమ సంవత్సరం విద్యార్థులలో ఆంగ్లభాషా నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఆర్జీయుకేటి బాసర ఆంగ్ల విభాగం ఈ నెల 30 31 తేదీలలో కార్యశాలను రెండు రోజుల నిర్వహిస్తోంది. అందులో భాగంగా కార్యశాలను ఉపకులపతి ప్రొ. ఎ. గోవర్ధన్ లాంఛనంగా ప్రాంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా ప్రొ. కెన్నడి బాబు విచ్చేసారు. ఆయన విద్యార్థులలో ఆంగ్లభాష పట్ల అవగాహన కల్పించారు. గ్రామీణ నేపథ్యంలోంచి వచ్చిన పిల్లలు ఆంగ్ల భాష అంటే భయపడకూడదని, ప్రతిరోజు కొద్దికొద్దిగా సాధన చేస్తే ఏ భాషైన మాతృభాషాలా అనర్గలంగా మాట్లాడొచ్చని విద్యార్థులకు చెప్పారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం కల్పించడం కోసం ఆయన అనేక చిట్కాలను, సులభ పద్ధతులను బోధించారు. ఈ కార్యశాల ఆంగ్లంలో విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పదజాల అభివృద్ధి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఇలాంటి కార్యశాలలు విద్యర్థులకు విద్యాపరమైన విజయానికి మరియు వృత్తి అభివృద్ధికి చాలా అవసరమని ఉపకులపతి ప్రొ. ఎ. గోవర్ధన్ పేర్కొన్నారు. ఇది విద్యార్థులకు వారి ప్రదర్శన నైపుణ్యాలు, సమూహ పరస్పర చర్య ఇంటర్వ్యూ సంసిద్ధతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని, తద్వారా వారి మొత్తం వ్యక్తిత్వ అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆంగ్లవిభాగం అధిపతి ఎ. విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రంలో డా. ఎస్. విఠల్, డా. గుజ్జారి శంకర్, డా. ఎన్. విజయ్ కుమార్, యు. ప్రభాకర్, డి. వసంత్ బాబు, మొదలైనవారు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో విద్యార్థులకు ఈ శిక్షణ ద్వారా స్పష్టత లక్ష సాధన నేర్పింది



**చట్టం, భైంసా :** భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గత ఆరు రోజుల నుండి వాటోలి గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరం ఆరవ రోజు కార్యక్రమాలు వినూత్నంగా నిర్వహించబడ్డాయి. గురువారం ప్రధానంగా వాలంటీర్లు గ్రామ ప్రజల జీవన విధానంపై ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. గ్రామంలోని ప్రతి కుటుంబ పరిస్థితి, ఆర్థిక స్థోమత, విద్యా స్థాయి, ప్రభుత్వ పథకాల అమలు మొదలైన కీలకమైన అంశాలపై సమగ్ర సమాచారం సేకరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడానికి మధ్యాహ్నం డాక్టర్ గుంత సుధాకర్ గారి ఆధ్వర్యంలో బ్యాంకింగ్ కెరీర్ అవకాశాలు అనే అంశంపై మోటివేషన్ క్లాస్ నిర్వహించబడింది. విద్యార్థుల్లో భవిష్యత్తుపై స్పష్టత, లక్ష్యసాధనపై నమ్మకాన్ని ఈ శిక్షణ నింపింది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కర్రోల్ల బుచ్చయ్య గారు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను అభినందిస్తూ, "సమాజంలో మార్పు తీసుకురాగల శక్తి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో ఉంది" అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆరె .రాజు విద్యార్థులను ప్రశంసించారు. అదేవిధంగా కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ సంతోష్, కుమార్, సురేందర్, డా". నసేహా శ్రావణ్య,అర్పియా, విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామ ప్రజలకు సేవ అందించడంతో పాటు, విద్యార్థుల్లో సమాజ సేవా పట్ల అవగాహన, సేవాభావం మరింత పెరిగింది. "నాట్ మీ బట్ యు" అనే ఎన్ఎస్ఎస్ సిద్ధాంతం ఈ రోజు కార్యక్రమాల్లో ఎంతో అందంగా ప్రతిఫలించింది.

# నిర్మల్ జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్**




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నిర్మల్ జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం గా జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్ అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి , విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దినెక్కారు అన్నారు. గత ఆరు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8150 కోట్ల దాకా స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉందని అన్నారు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివి విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందాము అంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వార్త చర్చలు జరిపి 1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసింది అన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలపై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# బండ పోచంపల్లిలోని పౌర హక్కుల దినోత్సవం



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలంలోని బండపోసనపల్లి గ్రామంలోని ఎస్.సి కమ్యూనిటీ హాల్లో "సివిల్ రైట్స్ డే" (పౌర హక్కుల దినోత్సవం) కార్యక్రమాన్ని యెల్దుర్తి ఎస్ఐ సిబ్బంది రెవెన్యూ అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పౌర హక్కుల ప్రాముఖ్యత, రాజ్యాంగం ద్వారా లభించే సమానత్వం, స్వేచ్ఛ, వివక్ష రహిత హక్కులపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది సంయుక్తంగా ప్రభుత్వ విభాగాల పాత్రను, ముఖ్యంగా అనుసూచిత జాతులు మరియు బలహీన వర్గాల హక్కులను కాపాడడంలో తీసుకుంటున్న చర్యలను వివరించారు. గ్రామస్తులు తమ పౌర హక్కులు ఉల్లంఘించబడిన సందర్భాల్లో వెంటనే పోలీసు లేదా రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చట్టపరమైన అవగాహన, పరస్పర గౌరవం, సామరస్య వాతావరణం పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించారు.

# షబ్బీర్ అలీ కు ముఖ్యమంత్రి మద్దతు ఇవ్వాలి

**టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు**



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు , మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ కు మంత్రి పదవిని ఇచ్చి కామారెడ్డి జిల్లా అభివృద్ధికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కామారెడ్డి అభివృద్ధి కోసం పాటుపడ్డ వ్యక్తి షబ్బీర్ అలీ అని 15 సంవత్సరాల నుండి కామారెడ్డి అభివృద్ధికి లేక ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని కనీసం విద్యార్థుల కోసం ఉన్నత విద్యాసంస్థలు లేనటువంటి జిల్లాగా కామారెడ్డి నిలిచిపోయిందని,అభివృద్ధి పనులకు నిధులు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యలకు పరిష్కారం జరగాలంటే షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వడం ద్వారానే కామారెడ్డి అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కేంద్ర అధిష్టానం గుర్తించాలని,మంత్రి పదవి వచ్చే విధంగా ముఖ్యమంత్రి కృషి చేయాలని అన్నారు.

# పెండ్లిల మిగిలిన అన్నం బాధితులకు పంపండి!

**చట్టం, నయీంనగర్:** వరద బాధితులను ఆదుకుంటామని చెప్తూనే... వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి విడుదల చేసిన వీడియో వివాదాస్పదమవుతున్నది. అధికారపార్టీ ఎమ్మెల్యే అయి ఉండి, ప్రభుత్వం నుంచి సాయం తీసుకురాకుండా.. బాధితులను అవమానిస్తారా అంటూ విపక్షాలు మండిపడుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. వరద విలయంలో చిక్కుకున్న వారిని ఆదుకుంటామంటూ నాయిని రాజేందర్రెడ్డి వీడియో విడుదల చేశారు. గురువారం పెండ్లిళ్లు శుభకార్యాలు చాలా ఉన్నందున.. ఆహారం మిగిలిపోతే కార్యక్రమాల నిర్వాహకులు తమకు సమాచారం అందించాలని కోరారు. ఫంక్షన్ల వద్దకు తమ టీమ్స్ను పంపిస్తామని, ఆహారాన్ని సేకరించి... బాధితులకు పంపిణీ చేస్తామని చెప్పారు. రాజేందర్రెడ్డి వ్యాఖ్యలపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బాధితులను ఆదుకోవాలనే ఆలోచన ఉంటే... ఆహారం తయారు చేయించి, పంపిణీ చేయొచ్చు కదా అని సూచిస్తున్నారు. ఫంక్షన్లలో మిగిలిన అన్నాన్ని పంచిపెడుతామని చెప్పడం దారుణమని మండిపడుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే.. ప్రభుత్వం వద్ద ఉన్న ప్రజాధనాన్ని తీసుకొచ్చి కూడా బాధితులను ఆదుకోవచ్చని సూచిస్తున్నారు. తుపాను హెచ్చరికలపై ప్రభుత్వం అలసత్వం వహించడమే కాకుండా... అధికార పార్టీ నేతలు అవమానించడం మరింత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అఖండ భారత నిర్మాతసర్దార్ వల్లభాయ్ పటేల్



స్వాతంత్ర్యం కేవలం ఒక రోజు కాదు, అది ఒక ప్రారంభం. 1947 ఆగస్టు 15న తెల్ల వారి జెండా దిగిపోయినప్పుడు, భారతదేశానికి స్వేచ్ఛ లభించినా, దేశ భవిష్యత్తు ఒక పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. ఆ సమయంలో, దాదాపు 565 సంస్థానాలు తమ ఇష్టానుసారం వ్యవహరించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఆనాటి పరిణామాలను ఊహించుకుంటే, నేడు మనం చూస్తున్న అఖండ, ఏకీకృత భారతం అనేది ఒక అద్భుతం. ఆ అద్భుతాన్ని సాకారం చేసింది ఒక్కరే - ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్! అందుకే ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న మనం జరుపుకునే జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) కేవలం ఒక నాయకుడికి నివాళి కాదు, అది మన దేశ సమైక్యతకు పునరంకితమయ్యే పవిత్ర దినం. విభజన చీకటిలో వెలుగురేఖ భారతదేశ చరిత్రలో అత్యంత సంక్షోభభరితమైన ఘట్టం దేశ విభజన. రక్తపాతం, వలసల కల్లోలం మధ్య, సర్దార్ పటేల్ హోం మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా అత్యంత కీలక పాత్ర పోషించారు. రాజ్యాంగపరమైన చర్చలు, దౌత్యపరమైన ఒత్తిడి, అవసరమైన చోట కఠినమైన సైనిక చర్య... ఈ మూడు అస్త్రాలను సమర్థంగా ఉపయోగించి, దేశాన్ని ముక్కలు కాకుండా కాపాడారు.ఆయన పట్టుదల ఎంత గొప్పదంటే, ఎంతోమంది రాజులు స్వతంత్రంగా ఉండాలని కోరుకున్నా, దేశ ప్రయోజనం కోసం లొంగిపోయేలా చేశారు. ఈ విలీన ప్రక్రియలో ఆయన ప్రదర్శించిన నిశ్చయమైన పట్టుదల కారణంగానే ఆయనకు 'ఇండియన్ బిస్మార్క్' మరియు 'ఉక్కు మనిషి' (Iron Man of India) అనే బిరుదులు సార్ధకమయ్యాయి. ఆయన కృషి ఫలితమే నేటి 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' అనే మహా సంకల్పం.

**ఐక్యతా ప్రతిమ – నిలిచిన సంకల్పం**

సర్దార్ పటేల్ దేశ సమైక్యతకు చేసిన సేవకు గుర్తింపుగా, ఆయన విగ్రహాన్ని ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' రూపంలో నిలబెట్టడం భారతదేశ గౌరవానికి చిహ్నం. కేవలం భౌతికంగానే కాక, పటేల్ తన పాలనలో అఖిల భారత సర్వీసులను ఏర్పాటు చేయడం ద్వారా పరిపాలనాపరమైన ఏకీకరణకు పునాది వేశారు. ఈ వ్యవస్థల ద్వారానే దేశంలోని ఏ మూల నుంచైనా సమర్థవంతమైన పాలన సాధ్యమవుతోంది.

**నేటి యువతరం – రేపటి భద్రతా దళం**

ఈ జాతీయ ఐక్యతా దినోత్సవం కేవలం గతాన్ని గుర్తు చేసుకోవడానికి మాత్రమే కాదు; వర్తమానంలో మన కర్తవ్యాన్ని గుర్తు చేసుకోవడానికి. నేడు, మన మధ్య భాష, ప్రాంతం, మతం, కులం పేరుతో చిన్న చిన్న అంతరాలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటువంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కోవడానికి, సర్దార్ పటేల్ చూపిన ఐక్యతా మార్గాన్ని మనం అనుసరించాలి. "ఐక్యత లేకపోవడం మనల్ని కొత్త విపత్తులకు గురిచేస్తుంది, కానీ ఉమ్మడి ప్రయత్నం మన దేశాన్ని కొత్త శిఖరాలకు చేరుస్తుంది." సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ స్ఫూర్తితో, దేశంలోని ప్రతి పౌరుడూ ఐక్యతా ప్రతిజ్ఞ చేయాలి. భిన్నత్వంలో ఏకత్వం అనేది మన దేశపు అతిపెద్ద బలం అని గుర్తుంచుకోవాలి. మనమంతా ఒకే భారతమాత సంతానం అనే భావనతో, దేశ పురోగతికి మన వంతు కృషి చేయడమే సర్దార్ పటేల్కు మనం ఇచ్చే నిజమైన అంజలి.సమైక్యతే సముద్ధరణ సేతువు,అనైక్యతే అనర్థాల హేతువు. ఈ ఏకతా దినోత్సవం సందర్భంగా, దేశాన్ని ఏకతాటిపై నడిపించిన ఆ మహనీయుడికి ప్రణామాలు అర్పిస్తూ, మనమంతా కలిసి దేశాభివృద్ధిలో భాగస్వాములమవుదాం! పోగు అశోక్ సైకాలజిస్టెలంగాణ, ప్రధాన కార్యదర్శి,

**( అక్టోబర్ 31 జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా)**

# ప్రజారోగ్యానికి పెనుముప్పుగా 'రైస్ మిల్లు' కాలుష్యం!



**చట్టం గంగారం:** పెద్దాయల్లాపూర్ గ్రామ నడిబొడ్డున ఉన్న ఒక రైస్ మిల్లు కారణంగా పెద్దాయల్లాపూర్ గ్రామ ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. మిల్లు నుంచి వచ్చే ధాన్యం పొట్టు (ఊక), దుమ్ము, ధూళి, మరియు వ్యర్థాల వల్ల గాలి కాలుష్యం పెరిగి, గ్రామంలోని అనేక మంది ప్రజలు ముఖ్యంగా చిన్న పిల్లలు మరియు వృద్ధులు శ్వాసకోశ మరియు చర్మ వ్యాధులకు గురవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సమస్య తీవ్రత గ్రామ మధ్యలో రైస్ మిల్లు ఉండటం వలన, నిత్యం వెలువడుతున్న కాలుష్యం ఇళ్లలోకి, ఆహార పదార్థాలపైకి చేరుతోంది. దీని వల్ల గ్రామ వాతావరణం పూర్తిగా దెబ్బతిన్నదని, పగటిపూట కూడా ఇళ్ల కిటికీలు మూసి ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామ పెద్దలు చెబుతున్నారు.

**ప్రజల డిమాండ్:**

"మా ఆరోగ్యాలు పణంగా పెట్టి ఈ మిల్లును నడపడం సరికాదు. దీనిని వెంటనే గ్రామం వెలుపలికి తరలించాలి," అని గ్రామస్తులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. దీనిపై స్థానిక ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారులు స్పందించాలి:**

స్థానిక అధికారులు తక్షణమే స్పందించి, రైస్ మిల్లు నుంచి వెలువడుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని, లేదా మిల్లును నివాస ప్రాంతాలకు దూరంగా తరలించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదని వారు హెచ్చరిస్తున్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ఆజరుద్దీన్



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** మాజీ క్రికెటర్, మాజీ ఎంపీ అజహరుద్దీన్ గురువారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మహమ్మద్ అజారుద్దీన్ ను మైనార్టీ కోటాలో రాష్ట్ర మంత్రివర్గంలో తీసుకోనునందున అజహరుద్దీన్ తో పాటు మైనార్టీలు ముఖ్యమంత్రిని కలిసి, మైనార్టీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మైనార్టీ సంఘాలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించిన అనంతరం మాట్లాడుతూ మంత్రివర్గంలోకి మైనార్టీలకు సముచిత స్థానం కల్పించేందుకే ఆజారుద్దీన్ ను మంత్రివర్గంలోకి తీసుకున్నామని చెప్పారు. మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, అజహారుద్దీన్, ఫహీం, ఖురేషి, మైనార్టీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం



**చట్టం, భైంసా :** నిజామాబాద్ లో భూమారెడ్డి కళ్యాణ మండపం లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, నిర్మల్ జిల్ల అబ్జర్వార్ చంద్ర శేఖర్ గౌడ్, కుమారిని వివాహ వేడుకల్లో పాల్గొన్న ముధోల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు, భోస్లే నారాయణ్ రావు పటేల్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు సుఖశాంతులతో ఉండాలని సభ్య సమాజంలో కుటుంబ సభ్యులతో పాటు అందరితో కలిసి మెలిసి ఉండి సంసార సాగరంలో ఎటువంటి ఒడి దోదుకులు, రాకుండా చూడాలని కోరుతూ తమ దివ్య ఆశీస్సులను అందించారు. వారి తో పాటు కుంటాల మండలం మాజీ ఎంపీపీ భోజరం పటేల్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ చంద్ర, ముత్యం రెడ్డి, కుబీర్ మండల అధ్యకు లు బషీర్, బంక బాబు, జడే శ్రీనివాస్, ఓంప్రకాష్ ఆత్మ రామ్, వెంకట్ రావు పటేల్, తదితరులు నాయకులు వివాహ వేడుకలు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించడం జరిగింది.

# భైంసాలో "అన్న బాహు సాటే" పేరిట అక్రమ చందాల వసూళ్లు



**చట్టం, భైంసా :** భైంసా పట్టణంలోని అన్న బాహు సాటే విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో విగ్రహ నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమైనట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. కమిటీ సభ్యుల వివరాల ప్రకారం, ఇటీవల కొంతమంది వ్యక్తులు "అన్న బాహు సాటే విగ్రహం పనులు బయట ప్రదేశంలో జరుగుతున్నాయి" అని చెప్పి ప్రజల నుండి చందాలు వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయంపై కమిటీ స్పష్టతనిస్తూ — "అన్న బాహు సాటే విగ్రహ కమిటీ ఎటువంటి చందాలు వసూలు చేయడం లేదు, ఎవరైనా ఈ పేరుతో డబ్బులు అడిగితే వారు మోసగాళ్లు" అని పేర్కొన్నారు. కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, భైంసా పట్టణంలో "అన్న బాహు సాటే విగ్రహం" పేరుతో ఎవరైనా చందా అడిగితే ఇవ్వకుండా, వెంటనే కమిటీకి లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి అని సూచించింది. అలాగే, ఇలాంటి అక్రమ చందాలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షుడు గాయక్వాడ్ అడెల్లు, ఉపాధ్యక్షుడు బోయకర్ మారుతి, సభ్యులు గాడేకర్ బాబు, కొత్తూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య బాలరాముడిని దర్శించుకున్న ఆర్మూర్ వాసులు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ ప్రాంతానికి చెందిన వాసులు గురువారం రోజు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య బాలరాముడిని దర్శించుకున్నారు. ఈ యాత్రలో భాగంగా కాశీ, అలహాబాద్ మొదలగు క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో రాముడిని ప్రతిష్ఠించిన తర్వాత మొట్ట మొదటిసారి దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు.

# వర్షపు నీటిలో కాలనీ వాసుల అవస్థలు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మెంథా తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పలు కాలనీల్లో వర్షపు నీటితో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కొటార్మూర్ శివారు 6వవార్డులో బుధవారం రోజు తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి కాలనీలో వర్షపునీరుతో ఇబ్బందులు పడ్డట్లు కాలనీవాసులు వాపోయారు. తెల్లవారుజాము నుండి కురిసిన భారీ వర్షానికి నీరు ఇళ్ల చుట్టూ చేరి బయటకు రాకుండా వర్షం నీటితో జల దిగ్బంధంలో ఉండిపోయినట్లు వారు వాపోయారు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు తమ సమస్యను విన్నవించిన నిర్లక్ష్యం వహించారని కాలనీవాసులు వాపోతున్నారు. వర్షాలు పడిన ప్రతిసారి కాలనీలో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, వర్షం నీటిలో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నమని, ఇళ్ళలోకి వచ్చే విషసర్పాలు, క్రిమికీటకాలతో ప్రమాదకరమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేసి కాలనీ సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ శివారులో గల మీనాక్షి కన్వెన్షన్ హాల్ ముందు గురువారం రోజు ఉదయం 0915 గంటలకు బాల్కొండ మండలం బోదేపల్లి గ్రామానికి చెందిన సుధాకర్, వయస్సు 48 సంవత్సరాలు, బోదేపల్లి నుండి ఆర్మూర్ కు ఏదో పని విషయంలో వస్తూ ఉండగా వెనక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

